www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 136 బుధవారం, సెప్టెంబర్ 30, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## తుమ్మిడిహెట్టి నిర్మాణానికి అనుమతులు
# ఇప్పించండి

- పీఆర్ఎల్ఐఎస్, సీతారామ ప్రాజెక్టులకు అనుమతివ్వండి
- పర్యావరణ అనుమతులు వెంటనే మంజూరు చేయండి
- కృష్ణా జలాల వినియోగంపై టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలి
- మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించాం
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి
- మంత్రి సీఆర్ పాటిల్ తో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం



2లో

## ఖర్గే పాల్గొన్న వేదికను శుద్ధి చేయడం దారుణం

- దళితులు, ఆదివాసీలు హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి: భట్టి విక్రమార్క



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 29** దళితులు, ఆదివాసీలపై వివక్ష, దాడులకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. దళితుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం సమష్టిగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత–ఆదివాసీ ఆత్మగౌరవ సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడిచినా దళితులపై వివక్ష, దాడులు కొనసా గుతున్నాయని భట్టి అన్నారు. అంటరానితనానికి వ్యతిరే కంగా గతంలో జరిగిన ఉద్యమాలను,

మిగతా2లో...



## మయన్మార్‌లో
# వైమానిక దాడి..

- అరాకన్ ఆర్మీ ప్రాంతంలో సైన్యంపై దాడి • 49 మంది మృతి, 58 మందికి గాయాలు

**మయన్మార్,సెప్టెంబర్ 29 :** మయన్మార్ పశ్చిమ రఖైన్ రాష్ట్రంలో, తిరుగుబాటుదారుల బృందమైన అరాకన్ ఆర్మీ నియంత్రణలో ఉన్న ప్రాంతంలో సైన్యం జరిపిన వైమానిక దాడిలో కనీసం 49 మంది మరణించగా, 58 మంది గాయపడ్డారు. అరాకన్ ఆర్మీ, సహాయక చర్యలలో పాల్గొన్న ఒక అధికారి ప్రకారం, సోమవారం క్యౌక్తావ్ టౌన్‌షిప్‌లోని ఒక స్థానిక మార్కెట్ సమీపంలో ఒక యుద్ధ విమానం రెండు బాంబులను జారవిడిచింది. మృతులలో మార్కెట్ వ్యాపారులు, సరుకులు కొనడానికి వచ్చిన వినియోగదారులు, రోడ్డుపై నడుస్తున్న సాధారణ ప్రజలు ఉన్నారని చెబుతున్నారు. గాయపడిన వారిలో 22 మంది పరిస్థితి విషమంగా ఉందని అరాకన్ ఆర్మీ పేర్కొంది. ఘటనా స్థలంలోని సహాయక సిబ్బంది నుండి అందిన సమాచారం ఆధారంగా, రఖైన్‌లో సహాయక చర్యలలో పాల్గొంటున్న సీనియర్ అధికారి వాయ్ హ్టూన్ ఆంగ్ మృతుల సంఖ్యను

మిగతా2లో...




2లో

## తెలంగాణలో విస్తృతమైన పెట్టుబడి అవకాశాలు

- గ్రేటర్ హైదరాబాద్ చాలా వేగంగా అభివృద్ధి
- తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ వెల్లడి
- తెలంగాణ స్పీకర్ బృందం జర్మనీలో పర్యటన
- భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో భేటీ
- వివిధ రంగాల్లో ఉన్న అవకాశాలపై సుదీర్ఘంగా చర్చ

## ఏడాదిలో సొంతింటి కల సాకారం

- నగరం నడిబొడ్డున కోట్ల విలువైన స్థలాల్లో 'ఇందిరమ్మ టవర్స్'
- రూపాయి ఖర్చు లేకుండా లబ్ధిదారుల పేరిటే ఇళ్ల రిజిస్ట్రేషన్
- పేదలను నగరానికి దూరం చేయం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్ 29 :** పేదవాడి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, జీవితకాలపు సొంతింటి కలను ఏడాదిలోనే సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పేదల కష్టాలు, వారి అవసరాలను అర్థం చేసుకున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని అత్యంత విలువైన ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములను కేవలం ఆదాయ

మిగతా2లో...

## నేడు సిరిసిల్లకు
# సీఎం రేవంత్‌రెడ్డి

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.. భారీ బహిరంగ సభలో ప్రసంగం



2లో

## ఎన్‌సీపీసీఆర్ తీరుపై
# సుప్రీంకోర్టు అసంతృప్తి

- ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఆర్‌టీఈ కోటా అమలుపై ఆగ్రహం



2లో



## రాష్ట్ర ప్రభుత్వానిది తుగ్లక్ నిర్ణయం

- సింగరేణి బొగ్గు టన్నుకు రూ.3,800.. విదేశీ బొగ్గుకు రూ.9 వేల ఖర్చు
- ప్రజలపై ఈ అదనపు భారాన్ని ఎందుకు మోపుతున్నారు?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ

**హైదరాబాద్,సెప్టెంబర్ 29 :** టన్నుకు రూ.3,800 ఖర్చయ్యే సింగరేణి బొగ్గును వినియోగించకుండా, టన్నుకు రూ.9 వేల వరకు ఖర్చయ్యే విదేశీ బొగ్గును దిగుమతి చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడం మరో 'తుగ్లక్' నిర్ణయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఈ నిర్ణయం ఎవరి ప్రయోజనం కోసం తీసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

మిగతా2లో...




# నాతో పెట్టుకోవద్దు

- కేటీఆర్ వ్యాఖ్యలపై కవిత తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్, 29 :** తాను ఏ విషయమైనా నిర్దిష్టమైన ఆధారా లతోనే మాట్లాడుతానని, తనతో పెట్టుకోవద్దని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత హెచ్చరిం చారు. తాను ఎవరి మాటలు విని ఏది పడితే అది మాట్లాడబోనని స్పష్టం చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో స్పందించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణమన్న

మిగతా2లో...

# తుమ్మిడిహెట్టి నిర్మాణానికి అనుమతులు ఇప్పించండి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 29 :** తుమ్మిడి హట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి త్వరగా అనుమతులు ఇప్పించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఢిల్లీలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాలపై మంత్రితో వారు చర్చించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీని ఎఫ్ఆర్ఎల్ ౦152 మీటర్ల స్థాయిలో నిర్మించేందుకు తెలంగాణ, మహారాష్ట్ర మధ్య త్వరగా అంగీకారం కుదిరేలా చూడాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఆ స్థాయిలో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ఆధారంగా నీటిని ఎల్లంపల్లికి తరలించేందుకు వీలుంటుందని తెలిపారు. దాంతో నీటి తరలింపునకు అవసరమయ్యే విద్యుత్ వినియోగం, విద్యుత్ వ్యయం తగ్గుతుందని వివరించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్ఎల్ఐఎస్), డిండి ఎత్తిపోతల పథకం (డీఎల్ఐఎస్), సీతారామ సాగర్ బహుళార్థక ప్రాజెక్టు (ఎస్ఎస్ఎంపీ), గౌరవెల్లి రిజర్వాయర్లకు పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పర్యావరణ అనుమతులకు మార్గదర్శకాలను జారీ చేస్తామని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఆయా ప్రాజెక్టులకు వెంటనే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని సీఎం కోరారు. అనుమతుల జాప్యంతో ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరుగుతోందని సీఎం తెలిపారు. సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద పెండింగ్‌లో ఉన్న అనుమతులను త్వరగా మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించామని, నీటిపారుదల ప్రణాళిక, అంతర్రాష్ట్ర అంశాలకు సంబంధించిన అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం పొందేందుకు తాము చర్చిస్తున్నామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఆధ్వర్యంలో చేపడుతున్న టెలిమెట్రీ యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మొదటి దశ టెలిమెట్రీ యంత్రాల ఏర్పాటుకు అవసరమైన రూ.4.15 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జమ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. మొదటి దశ టెలిమెట్రీ యంత్రాలను ఏర్పాటు త్వరగా పూర్తి చేయడంతో పాటు రెండు, మూడో దశలకు సంబంధించిన యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే గడ్డం వినోద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటిపారుదల)తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలో సొంతింటి కల సాకారం

(మొదటి పేజీ తరువాయి)

వనరులుగా చూడకుండా పేదల ఆవాసాల కోసం వినియోగిస్తున్నామని తెలిపారు.నాంపల్లి నియోజకవర్గ పరిధిలోని రెడ్‌హిల్స్‌లో మంగళవారం 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి అజారుద్దీన్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఎకరం భూమి రూ.200 కోట్ల నుంచి రూ.250 కోట్ల వరకు విలువ చేసే ప్రాంతాల్లోనూ పేదల కోసం ఇళ్ల నిర్మాణానికి స్థలాలను కేటాయిస్తున్నామని చెప్పారు.రెడ్‌హిల్స్‌లో నిర్మించనున్న ఒక్కో అపార్ట్‌మెంట్ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.80 లక్షల నుంచి రూ.కోటి వరకు విలువ ఉంటుందని మంత్రి తెలిపారు. నిర్మాణ పనులను ఏళ్ల తరబడి కొనసాగించకుండా ఏడాది వ్యవధిలోనే పూర్తి చేసి, ఇదే వేదిక నుంచి లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.

హైదరాబాద్ నగర పరిధిలోని 20 నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణానికి అనువైన భూములను గుర్తించినట్లు, ఇప్పటికే 16 నుంచి 17 ప్రాంతాల్లో టెండర్ల ప్రక్రియ పూర్తయినట్లు వెల్లడించారు.మొదటి విడతలో పారదర్శకంగా నిర్వహించిన లక్కీ డ్రా ద్వారా 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు మంత్రి వివరించారు. మిగిలిన అర్హులైన లబ్ధిదారులకు రెండో, మూడో, నాలుగో విడతల్లో ఇళ్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. పేదలకు కేవలం కాగితాలపై హామీలు ఇచ్చి వదిలేయకుండా, ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు.లబ్ధిదారుల నుంచి ఎలాంటి పైరవీలు, కమిషన్లు లేకుండా ప్రభుత్వ ఖర్చుతోనే ఇళ్లను వారి పేర్లపై పక్కాగా రిజిస్ట్రేషన్ చేయిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తులో పిల్లల ఉన్నత విద్య, వివాహాలు, అత్యవసర వైద్య ఖర్చులు వంటి అవసరాలకు ఇంటిని ఆధారంగా చూపించి బ్యాంకుల నుంచి రుణం పొందే హక్కును కూడా పేదలకు కల్పిస్తున్నామని తెలిపారు.**నగరానికి దూరంగా ఇళ్లు నిర్మించం** గత ప్రభుత్వాల హయాంలో పేదల కోసం నగరానికి 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఇళ్లు నిర్మించడం వల్ల వారి జీవనోపాధి, రోజువారీ పనులు, పిల్లల విద్యకు ఇబ్బందులు ఏర్పడ్డాయని మంత్రి పొంగులేటి విమర్శించారు. పేదల జీవన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వారు నివసించే ప్రాంతాలకు సమీపంలోనే జీ+10 విధానంలో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వివరించారు.ఇళ్ల నిర్మాణంలో నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నిర్మాణ పనులను లబ్ధిదారులు వారానికి ఒకసారి స్వయంగా పరిశీలించే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. తద్వారా నిర్మాణ నాణ్యతను వారు కూడా పర్యవేక్షించవచ్చని పేర్కొన్నారు. రెడ్‌హిల్స్ ప్రాంతంలో భవిష్యత్తులో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా నిర్మాణ ప్రాంతంలోని డ్రైనేజీ వ్యవస్థను ప్రధాన ట్రంక్ లైన్‌కు అనుసంధానం చేసే బాధ్యతను గృహనిర్మాణ శాఖ తీసుకుంటుందని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వానిది తుగ్లక్ నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

విదేశీ బొగ్గు దిగుమతికి అయ్యే అదనపు భారాన్ని తెలంగాణ ప్రజలు ఎందుకు భరించాలని ఆయన నిలదీశారు. ఈ మేరకు మంగళవారం 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందించారు.తెలంగాణలో భారీగా బొగ్గు నిల్వలు ఉన్నప్పటికీ, రాష్ట్రంలోని సింగరేణి సంస్థను పక్కనపెట్టి విదేశాల నుంచి అధిక ధరకు బొగ్గును దిగుమతి చేసుకోవడంపై కేటీఆర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. దక్షిణ భారతదేశంలోనే తెలంగాణలో అత్యధిక బొగ్గు నిల్వలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అవసరాలతో పాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు కూడా సింగరేణి సంస్థ బొగ్గును సరఫరా చేస్తోందని తెలిపారు. అలాంటి సంస్థ అందుబాటులో ఉండగా విదేశీ బొగ్గును దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ఏమిటని ఆయన ప్రశ్నించారు.సింగరేణి బొగ్గును వినియోగించడం వల్ల రాష్ట్రానికి అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవచ్చని కేటీఆర్ పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో లభించే సింగరేణి బొగ్గును ఉపయోగించకుండా, దాదాపు రెండింతలకు పైగా ధర చెల్లించి విదేశీ బొగ్గును కొనుగోలు చేయడం వల్ల విద్యుత్ ఉత్పత్తి వ్యయంపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అదనపు వ్యయం చివరకు ప్రజలపై భారం పడే పరిస్థితి ఎందుకు తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి బొగ్గును ఉపయోగించి టీఎస్ జెన్‌కో ద్వారా 24 గంటల విద్యుత్ సరఫరా అందించామని కేటీఆర్ తన ప్రకటనలో గుర్తు చేశారు. సింగరేణి నుంచి బొగ్గు అందుబాటులో ఉన్నప్పుడు విద్యుత్ ఉత్పత్తికి విదేశీ బొగ్గుపై ఆధారపడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. గతంలో సాధ్యమైన విద్యుత్ సరఫరా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎందుకు సాధ్యం కావడం లేదని నిలదీశారు. రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను వినియోగించుకుంటూ విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా విదేశీ బొగ్గు దిగుమతులకు అనుమతించడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం కలుగుతుందని ఆయన ఆరోపించారు. తక్కువ ధరకు అందుబాటులో ఉన్న బొగ్గును వదిలి ఎక్కువ ధరకు విదేశీ బొగ్గును కొనుగోలు చేయడంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.విదేశీ బొగ్గు దిగుమతుల వల్ల ఏర్పడే అదనపు ఆర్థిక భారాన్ని ప్రభుత్వం ఎలా భరిస్తుందో, దాని ప్రభావం విద్యుత్ వినియోగదారులపై పడుతుందా లేదా అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని కేటీఆర్ కోరారు. రాష్ట్రంలోని బొగ్గు వనరులు, సింగరేణి సంస్థ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

# ఎన్‌సీపీసీఆర్ తీరుపై సుప్రీంకోర్టు అసంతృప్తి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 29 :** ప్రైవేటు పాఠశాలల్లో పేద, బలహీన వర్గాల పిల్లలకు ఉచిత విద్య అందించేందుకు ఉద్దేశించిన 25 శాతం ఆర్‌టీఈ కోటా అమలుపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కోటా అమలుకు సంబంధించిన వివరాలను సమర్పించే విషయంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్) వ్యవహరించిన తీరుపై ధర్మాసనం ప్రశ్నలు లేవనెత్తింది. విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12(1)(సీ) ప్రకారం ప్రైవేటు, ఎయిడెడ్ కాని పొరుగు పాఠశాలలు ప్రవేశ స్థాయిలో కనీసం 25 శాతం సీట్లను బలహీన, వెనుకబడిన వర్గాల పిల్లలకు కేటాయించి ఉచిత ప్రాథమిక విద్య అందించాలి. ఈ నిబంధన సమర్థంగా అమలవుతున్న తీరును సుప్రీంకోర్టు పర్యవేక్షిస్తోంది.

ఈ కేసు విచారణ సందర్భంగా ఎన్‌సీపీసీఆర్ సమర్పించిన అఫిడవిట్‌పై జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కేవలం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి సమాచారాన్ని సేకరించడం మాత్రమే ఎన్‌సీపీసీఆర్ బాధ్యత కాదని, ప్రతి పొరుగు పాఠశాలలో ఆర్‌టీఈ నిబంధన అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత కూడా ఉందని కోర్టు స్పష్టం చేసింది.ఎన్‌సీపీసీఆర్ తన అఫిడవిట్‌లో దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖలు రాసి ఆర్‌టీఈ చట్టంలోని సెక్షన్ 12(1)(సీ) అమలుకు సంబంధించిన నిబం ధనల వివరాలను కోరినట్లు తెలిపింది.

అయితే తొమ్మిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఇంకా స్పందన రాలేదని వెల్లడించింది. మిగిలిన ప్రాంతాలు అమలు చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. అయితే సమాచార సేకరణతో ప్రక్రియను ముగించకుండా, చట్టం ఉద్దేశాన్ని ఆచరణలోకి తీసుకురా వాలని సుప్రీంకోర్టు సూచించింది. ఈ అంశంపై తదుపరి విచారణకు ఎన్‌సీపీసీఆర్ చైర్‌పర్సన్, డైరెక్టర్ హాజరుకావాలని ధర్మాసనం ఆదేశించింది. ఇది ధిక్కరణ కేసు కాదని, కమిషన్‌కు అప్పగించిన బాధ్యతపై స్పష్టత కల్పించేందుకే హాజరు కావాలని కోర్టు పేర్కొంది.2026 జనవరిలోనే సుప్రీంకోర్టు ఆర్‌టీఈ చట్టంలోని 25 శాతం కోటాను సమర్థంగా అమలు చేసేందుకు అవసరమైన నియమ నిబంధనలు రూపొందించాలని ఆదేశించింది. బలహీన, వెనుకబడిన వర్గాల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశం కల్పించడం జాతీయ స్థాయి బాధ్యతగా పేర్కొంది.

## అదుపుతప్పి మాట్లాడితే మహిళలతో కొట్టిస్తా...

**నోరు అదుపులో పెట్టుకోకపోతే ఊరుకోబోం**

**కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు పక్కనపెట్టాలి**

**ప్రత్యర్థులకు కొండా సురేఖ హెచ్చరికలు**

**హైదారాబాద్,సెప్టెంబర్ 29** మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ తనదైన శైలిలో రాజకీయ ప్రత్యర్థులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం వరంగల్‌లో నిర్వహిం చిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడు తూ, నోరు అదుపులో పెట్టుకోకపోతే మహిళలతో దేహశుద్ధి చేయిస్తానని ఘాటుగా హెచ్చరించారు. కొంతమంది నేతల తీరుపై కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇష్టానుసారం మాట్లాడితే మహిళలతో చిత్తుచిత్తుగా కొట్టిస్తాం. ఒక్కో మహిళ నలుగురిని కొడుతుంది, జాగ్రత్త. ప్రతిపక్ష నేతలు గాలిలో కత్తులు తిప్పుతున్నారు" అంటూ ఆమె ధ్వజమెత్తారు. కొందరు నేతలు తమ హద్దులు మీరుతున్నారని, అలాంటి వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో పార్టీ అంతర్గత పరిణామాలపైనా ఆమె స్పందించారు. కాంగ్రెస్ నేతలంతా విభేదాలను పక్కన పెట్టి, పార్టీ బలోపేతం కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులంతా ఐక్యంగా ఉంటేనే పార్టీ ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని ఆమె సూచించారు.

# మయన్మార్‌లో వైమానిక దాడి..

(మొదటి పేజీ తరువాయి)

ధృవీకరించినట్లు అసోసియేటెడ్ ప్రెస్ నివేదించింది. ఆ మార్కెట్ రాష్ట్రంలోని ప్రధాన టోకు వ్యాపార కేంద్రాలలో ఒకటి, ఇది వివిధ ప్రాంతాల నుండి వ్యాపారులను, వినియోగదారులను ఆకర్షిస్తుంది. తమ నియంత్రణలో ఉన్న ప్రాంతంలో జరిగిన ఈ ఘటనను ఒక తీవ్రమైన వైమానిక దాడిగా పేర్కొంటూ, బాధ్యులైన పక్షాలు, సంస్థలపై సమర్థవంతమైన ప్రతీకార చర్యలు తీసుకుంటామని అరాకన్ ఆర్మీ హెచ్చరించింది. దాడి తర్వాత సోషల్ మీడియాలో విడుదలైన ఫోటోలు, వీడియోలలో కొన్ని భవనాలు తగలబడుతుండటం, వాహనాలు దెబ్బతినడం, సమీపంలోని వంతెనలో కొంత భాగం ధ్వంసం కావడం కనిపించింది. ఈ ఘటనపై మయన్మార్ సైన్యం ఇంకా స్పందించలేదు. అయితే, తాము కేవలం చట్టబద్ధమైన సైనిక నిర్మాణాలనే లక్ష్యంగా చేసుకుంటామని సైన్యం గతంలో పేర్కొంది. తిరుగుబాటు గ్రూపులు ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపించింది. మయన్మార్‌లోని రెండవ అతిపెద్ద నగరమైన మాండలేకు పశ్చిమాన సుమారు 340 కిలోమీటర్ల దూరంలో క్యౌక్తావ్ ఉంది. ఈ ప్రాంతం ప్రస్తుతం అరాకన్ ఆర్మీ నియంత్రణలో ఉందని చెబుతున్నారు.

# నాతో పెట్టుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ వ్యాఖ్యలను కవిత తప్పుబట్టారు. అహంకారం, అక్రమ దందాలతోనే పార్టీని పాతాళానికి నెట్టారని కేటీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు.తాను పార్టీలోని ఓ నేతపై అవినీతి ఆరోపణలు చేస్తే కొన్ని గంటల్లోనే తనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని కవిత పేర్కొన్నారు. అదే వ్యక్తితో కలిసి ఉంటూ పార్టీ అధినేత నిర్ణయాలను బహిరంగంగా ప్రశ్నించడం పార్టీ వ్యతిరేక చర్య కాదా అని ఆమె ప్రశ్నించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని సంపాదించిన ఫామ్‌హౌస్‌లు, అనుమతులు, ఇతర వ్యవహారాలను ప్రస్తావిస్తూ కేటీఆర్‌పై విమర్శలు చేశారు.పార్టీలో జరిగిన వైఫల్యాలను అధినేత కేసీఆర్‌పై మోపడం సరికాదని కవిత అన్నారు. కేటీఆర్ మైండ్‌గేమ్‌ను నమ్ముతూ పార్టీకి నష్టం కలిగించవద్దని హెచ్చరించారు. గతంలో ప్రజలు, రైతులు ఎదుర్కొన్న సందర్భాలను ప్రస్తావిస్తూ కేటీఆర్ వ్యవహారశైలిపై ఆమె విమర్శలు చేశారు.

# నేడు సిరిసిల్లకు సీఎం రేవంత్‌రెడ్డి

**● పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..**

**భారీ బహిరంగ సభలో ప్రసంగం**

**సిరిసిల్ల,సెప్టెంబర్ 29 :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేడు సిరిసిల్ల జిల్లాలో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి హోదాలో సిరిసిల్లకు తొలిసారి వస్తున్న ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, వివిధ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం రగుడు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా తొలుత కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించి, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. అనంతరం జిల్లా అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం సిరిసిల్లకు చేరుకోనున్న సీఎం రేవంత్‌రెడ్డి అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడి నుంచి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారు. అనంతరం రగుడు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు.సిరిసిల్ల పర్యటనలో సుమారు రూ.345.78 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టనున్నట్లు ఇతర నివేదికలు పేర్కొన్నాయి. నేతన్నల సంక్షేమం, మహిళా సాధికారత, విద్య, మౌలిక వసతులు తదితర అంశాలకు సంబంధించిన కార్యక్రమాలు ఇందులో ఉన్నాయి.

# ఖర్గే పాల్గొన్న వేదికను శుద్ధి చేయడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

దళితుల రక్షణ కోసం అమల్లోకి వచ్చిన అట్రాసిటీ చట్టాన్ని ఆయన ప్రస్తావించారు. దేశంలోని ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉత్తరాఖండ్‌లో పాల్గొన్న కార్యక్రమం అనంతరం వేదికను శుద్ధి చేశారన్న అంశంపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. ఖర్గే అంచెలంచెలుగా ఎదిగి సీఎల్పీ నేతగా, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా, ప్రస్తుతం ఏఐసీసీ అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఖర్గే పాల్గొన్న వేదికను అనంతరం శుద్ధి చేయడం దారుణమని విమర్శించారు.దళితులను రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారనే భావన కలుగుతోందని భట్టి ఆరోపించారు. ప్రతి ఒక్కరికీ రక్షణ, సమానత్వం కల్పించేందుకు దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. ఉత్తరాఖండ్‌లో ఖర్గే సమావేశం అనంతరం జరిగిన పరిణామాలపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ స్పందించకపోవడం ప్రశ్నలకు తావిస్తోందని అన్నారు. దళితులు, ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కులు, సమానత్వం కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు.

# తెలంగాణలో విస్తృతమైన పెట్టుబడి అవకాశాలు

**ఫ్రాంక్‌ఫర్ట్, సెప్టెంబర్ 29 :** జర్మనీలో తెలంగాణ శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నేతృత్వంలోని అసెంబ్లీ ప్రతినిధి బృందం పర్యటన కొనసాగుతోంది. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో తెలంగాణలో పెట్టుబడి అవకాశాలు, తెలుగు ప్రవాసులతో అనుసంధానం అంశాలపై సమావేశం నిర్వహించారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న పెట్టుబడుల అవకాశాలు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, ఇన్నోవేషన్, టెక్నాలజీ వంటి వివిధ రంగాల్లో ఉన్న అవకాశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ గారు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ను భారత కాన్సులేట్ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. అంతకుముందు.. ఈ బృందానికి అక్కడి అధికారులు ఘన స్వాగతం పలికారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. "తెలంగాణ రాష్ట్రంలో ఇన్వెస్టర్స్ కు అపారమైన అవకాశాలు ఉన్నాయని, గ్రేటర్ హైదరాబాద్ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. హైదరాబాద్ పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతంగా అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో హైదరాబాద్ ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. విదేశాల్లో స్థిరపడిన తెలుగు ప్రజలు తమ మాతృభూమితో తమ అనుబంధాన్ని కొనసాగిస్తూనే, తెలంగాణ అభివృద్ధిలోనూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. జర్మనీతో పాటు యూరప్‌లోని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు తెలంగాణలో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలని కోరారు. ప్రవాస తెలంగాణ వాసులు రాష్ట్రానికి పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను తీసుకురావడంలో గొప్ప వారధిగా నిలవాలని స్పీకర్ ప్రసాద్ సూచించారు.

కార్యక్రమంలో భాగంగా 2024లో జర్మనీలోని రైన్‌ల్యాండ్ రాష్ట్ర స్పీకర్ హెండ్రిక్ హెరింగ్ బృందం హైదరాబాద్‌లోని అసెంబ్లీని సందర్శించింది. ఇప్పుడు దానికి రిటర్న్ విజిట్‌గా తెలంగాణ స్పీకర్ బృందం జర్మనీలో పర్యటిస్తోంది. యూరప్ లోని జర్మనీ తర్వాత ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ లో ఈ బృందం పర్యటించనుంది. వచ్చే నెల 9వ తేదీన శాసన సభ స్పీకర్ గారు, శాసన మండలి చైర్మన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం తిరిగి హైదరాబాద్ కు చేరుకుంటుంది. సెప్టెంబర్ 13 నుంచి 18వ తేదీ వరకు దక్షిణాఫ్రికాలోని కేప్ టౌన్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ జరిగింది. కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ కు కొనసాగింపుగా విదేశీ పర్యటనకు ఈ బృందం వెళ్లింది. విదేశీ పర్యటనలో భాగంగా రాష్ట్ర అసెంబ్లీ ప్రతినిధి బృందం ఆయా దేశాల పార్లమెంట్లను సందర్శించి, అక్కడి పార్లమెంటరీ విధానాలను పరిశీలిస్తుంది.

# సమ్మక్క సారలక్క ను దర్శించుకున్న హీరో నాని
## దర్శకుడు శ్రీకాంత్ ఓదెల నటుడు సంపూర్ణేష్ బాబు







**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29( పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాలతోహీరో నాని ని మార్యద పౌర్వకంగా కలువడం జరిగింది మంగళవారం రోజు హీరో నాని.. మేడారం సమ్మక్క సారలమ్మ లను దర్శించుకోవడం జరిగింది ది ప్యా రాడై జ్ సినమాబంపర్ హిట్ కావడంతో అమ్మవారికి తన ఎత్తు బంగారంతో మొక్కులు తీర్చుకున్నాడు..ఈ సందర్భంగా సక్సస్ మీటులో హీరో నాని ని మర్యాదపూర్వకంగా కలిసి శాల్వతో ఘనంగా సన్మానించడం జరిగిందిఈకార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రదీప్ రావు రఘు తదితరులు పాల్గొన్నారు..

# సీసీ కెమెరాల సాయంతో తప్పిపోయిన బాలుడి ఆచూకీ

**గంటల వ్యవధిలో బాలుడిని గుర్తించిన జీడిమెట్ల పోలీసులు**

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 29 (పీపుల్స్ న్యూస్)**
ఇంటి సమీపంలో ఆడుకుంటూ అదృశ్యమైన ఏడేళ్ల బాలుడిని జీడిమెట్ల పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో గంటల వ్యవధిలోనే గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు.బీహార్‌కు చెందిన ఉషాదేవి, జితేందర్ గిరి దంపతుల కుమారుడు విశాల్ (7) సోమవారం సాయంత్రం ఇంటి సమీపంలో ఆడుకుంటూ కనిపించకుండా పోయాడు. దీంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ వెంటనే స్పందించి కేసు నమోదు చేసి, బాలుడి ఆచూకీ కోసం సీసీ కెమెరాలను పరిశీలించాలని కానిస్టేబుల్ నరేష్‌తో పాటు సిబ్బందిని ఆదేశించారు. ఇన్‌స్పెక్టర్ ఆదేశాల మేరకు నరేష్, ఇతర పోలీసు సిబ్బంది తక్షణమే రంగంలోకి దిగి పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు.సీసీ కెమెరాల ఆధారంగా బాలుడి ఆచూకీని గుర్తించి, గంటల వ్యవధిలోనే అతడిని సురక్షితంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం బాలుడిని అతని తల్లిదండ్రులకు అప్పగించారు.తప్పిపోయిన బాలుడిని



త్వరితగతిన గుర్తించి సురక్షితంగా తమకు అప్పగించిన జీడిమెట్ల పోలీసులకు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన





**మల్కాజిగిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 29 (పీపుల్స్ న్యూస్)**
విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు త్రిముల్గెరి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మార్నింగ్ స్టార్ హైస్కూల్‌లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ట్రాఫిక్ త్రిముల్గెరి డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు, అదనపు ఇన్‌స్పెక్టర్ ఐ.వి. రమణయ్య మాట్లాడుతూ హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం, ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు రోడ్డు భద్రతా రాయబారులుగా మారి కుటుంబ సభ్యులు, స్నేహితులకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అల్ఫోసా హ్యారీ, వైస్ ప్రిన్సిపాల్ సంగీతా నెల్సన్ తదితరులు పాల్గొన్నారు.




# దుబ్యాలలో పారిశుధ్య పనులు ముమ్మరం



**టేకుమట్ల.సెప్టెంబర్ 29** విజయదశమి పండుగ నేపథ్యంలో దుబ్యాల గ్రామంలో పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు.సర్పంచ్ సంగీ అంజలి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలోని వీధుల ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు,గడ్డిని తొలగించారు.దోమల వ్యాప్తిని అరికట్టేందుకు కలుపు మొక్కలు,గడ్డి నివారణ మందును పిచికారీ చేయించారు. పండుగ సెలవుల్లో గ్రామానికి వచ్చే విద్యార్థులు,ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడమే లక్ష్యమని సర్పంచ్ తెలిపారు.ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బిక్కినేని కిషన్‌రావు,మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సంగీ రవి,వార్డు సభ్యులు,తదితరులు ఉన్నారు.

# కబ్జాకు గురవుతున్న దేవాలయ భూమి

**- పంచముఖి హనుమాన్ విగ్రహం పక్కనే ఖాళీ స్థలంపై కన్ను**
**- సిమెంట్ పోల్లు వేసి కబ్జాకు యత్నిస్తున్నారా?**

**బెల్లంపల్లి సెప్టెంబర్29 ):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల హైవే పక్కన ఉన్న పంచముఖి హనుమాన్ విగ్రహం సమీపంలోని ఖాళీ స్థలంలో గుర్తుతెలియని వ్యక్తులు సిమెంట్ పొల్లు వేస్తుండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఖాళీ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.హైవే పక్కనే ఉన్న ఈ స్థలంలో సిమెంట్ పొల్లు వేయడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ స్థలమా? ప్రైవేటు స్థలమా? సంబంధిత స్థలానికి సంబంధించిన హక్కులు ఎవరికి ఉన్నాయి? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.ఈ వ్యవహారాన్ని ఇప్పటికే తహసీల్దార్ (ఎమ్మార్వో) దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయినప్పటికీ, స్థలంలో జరుగుతున్న పనులపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వాస్తవాలను వెలికితీయాల్సిన అవసరం ఉంది. అధికారులు స్పందిస్తారాపంచముఖి హనుమాన్ విగ్రహం సమీపంలోని స్థలానికి సంబంధించిన రెవెన్యూ రికార్డులను పరిశీలించి, సిమెంట్ పొల్లు ఎవరు వేస్తున్నారు? ఏ అనుమతులతో వేస్తున్నారు? స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం జరుగుతోందా? అనే అంశాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



# నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

**- ప్రజావాణిలో కమలాపురం వాసుల వినతి**
**- స్థలం లేని అర్హులను గుర్తించాలని విజ్ఞప్తి**
**- ఇందిరమ్మ ఇళ్లతో పాటు స్థలాలూ కేటాయించాలని డిమాండ్**

**ములుగు, సెప్టెంబర్ 29:** ఇంటి స్థలం లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి ప్రభుత్వం స్థలాలు కేటాయించాలని మంగపేట మండలం కమలాపురం గ్రామస్తులు కోరారు. ఈ మేరకు ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.కమలాపురం గ్రామానికి చెందిన గుడిసేవ కమల పుష్పావతి, రాజ్యలక్ష్మితో పాటు పలువురు ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. సొంత స్థలం లేకపోవడంతో ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్నామని, అర్హులైన నిరుపేదలకు స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరారు.మంగపేట మండలంలో తమలాంటి నిరుపేద కుటుంబాలు అనేకం ఉన్నాయని, ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇంటి స్థలం లేని అర్హులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు స్థలాలు కేటాయించి సొంతింటి కల నెరవేర్చాలని కోరారు.



# పేద విద్యార్థులకు ఉచిత ట్యూషన్‌కు గ్రామపంచాయతీ అండ



**నల్లబెల్లి, సెప్టెంబర్ 29(**
మల్లంపల్లి గ్రామంలోని 6వ వార్డులో పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ బోధిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ 6వ వార్డు సభ్యులు గ్రామ సర్పంచ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఇటీవల చోటుచేసుకున్న సమస్యపై మల్లంపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గం స్థానికంగా స్పందించి పేద విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు అవసరమైతే లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయడంతో పాటు, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.6వ వార్డు సభ్యుల వినతిని స్వీకరించి సమస్యను పరిష్కరించేందుకు ముందుకు వచ్చిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గానికి 6వ వార్డు ప్రజలు, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి గ్రామపంచాయతీ సహకారం అందించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

# అధికారుల అండతో గోడలకు రంగులు!

## ఆగని అక్రమ నిర్మాణం... అండగా అధికారులు.!






**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 29 (పీపుల్స్ న్యూస్)** అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గాజులరామారం సర్కిల్ పరిధిలోని సర్వే నంబర్ 329లో 283 గజాల ప్రభుత్వ భూమిపై మాజీ కార్పొరేటర్‌కు సంబంధించిన నిర్మాణం ఎలాంటి అనుమతులు లేకుండానే కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఈ నిర్మాణం జీ+4 స్థాయికి చేరుకోగా.. ప్రస్తుతం భవనానికి రంగులు వేసే పనులు కూడా జరుగుతున్నాయని చెబుతున్నారు.

### 'చర్యలు తీసుకున్నాం'.. కానీ నాలుగు ఇటుకలే!

ఈ నిర్మాణంపై గతంలో అధికారులు చర్యలు తీసుకున్నట్లు రికార్డుల్లో నమోదు చేసినట్లు సమాచారం. అయితే క్షేత్రస్థాయిలో జరిగిన చర్యలు మాత్రం కొన్ని ఇటుకలు తొలగించడంతోనే పరిమితమయ్యాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణం పూర్తిస్థాయిలో తొలగించకుండా, కేవలం నామమాత్రపు చర్యలతో సరిపెట్టుకోవడం వల్లే నిర్మాణదారులకు మరింత ధైర్యం వచ్చిందని స్థానికులు అంటున్నారు. అధికారులు చర్యలు తీసుకున్నట్లు రికార్డుల్లో చూపించుకోవడానికి మాత్రమే నామమాత్రంగా నాలుగు ఇటుకలు, గోడలకు రెండు రంధ్రాలు చేసి మమ అనిపించుకుని రికార్డ్స్ లో ఎక్కిచ్చినట్లు తెలుస్తోంది.

### ప్రభుత్వ భూమిలో నిర్మాణం.. అధికారుల మౌనం?

ప్రభుత్వ భూమిగా పేర్కొంటున్న 283 గజాల స్థలంలో నిర్మాణం జరుగుతుంటే సంబంధిత అధికారులు ఎందుకు పూర్తిస్థాయి చర్యలు తీసుకోలేదన్నది ప్రశ్నార్థకంగా మారింది. నిర్మాణం జీ+4 స్థాయికి చేరుకునే వరకు అధికారులు ఏం చేశారు? అనుమతులు లేకుంటే నిర్మాణం ఇంత దూరం ఎలా వచ్చింది? నామమాత్రపు చర్యల తర్వాత కూడా పనులు ఎలా కొనసాగుతున్నాయి? అన్న ప్రశ్నలకు సంబంధిత శాఖల అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకున్నామని చెప్పిన తర్వాతే నిర్మాణ పనులు ఆగిపోవాల్సి ఉండగా.. ప్రస్తుతం భవనం పూర్తయ్యే దశకు చేరుకుని, గోడలకు రంగులు వేసే పరిస్థితి రావడం అధికారుల పర్యవేక్షణపై అనుమానాలకు తావిస్తోంది. నిర్మాణం పూర్తయిన తర్వాత చర్యలు తీసుకుంటే ప్రయోజనం ఏమిటన్న ప్రశ్న స్థానికుల నుంచి వినిపిస్తోంది.ప్రభుత్వ భూమి పరిరక్షణ బాధ్యత ఎవరిది? అనుమతులు లేకుండా జీ+4 నిర్మాణం జరిగితే బాధ్యులపై ఏ చర్యలు తీసుకున్నారు? గతంలో చేపట్టిన చర్యల వివరాలు ఏమిటి? ప్రస్తుతం నిర్మాణ పనులు ఎలా కొనసాగుతున్నాయి? అనే అంశాలపై గాజులరామారం సర్కిల్, రెవెన్యూ, సంబంధిత మున్సిపల్ అధికారులకు ప్రజలు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

## రెండు ఇడ్లీలు, గుడ్లు, బిర్యానీ.. తమిళనాడు సీఎం ఫిట్‌నెస్ రహస్యం ఇదేనా..!



**చెన్నై:** తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ 52 ఏళ్ల వయసులోనూ ఎంతో ఫిట్‌గా చురుగ్గా ఉంటారు. ఆయన అంత ఫిట్‌గా ఉండటానికి గల కారణాలను ఆయన ఫిట్‌నెస్ ట్రెయినర్ నరేశ్ కుమార్ వెల్లడించారు. కఠినమైన డైట్ నియమాలు, ఖరీదైన ఆహార పద్ధతులకు బదులుగా.. విజయ్ సాధారణ ఇంటి భోజనం, క్రమమైన వ్యాయామంతోనే తన ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని ఆయన వివరించారు. ఈ సింపుల్ విధానమే విజయ్ ఫిట్‌నెస్ మంత్రమని స్పష్టంచేశారు.విజయ్ దినచర్య చాలా నిలకడగా ఉంటుందని నరేష్ కుమార్ చెప్పారు. సాధారణంగా ఉదయం 5:30 నుంచి 6 గంటల మధ్య నిద్రలేస్తారని, ఉదయం 9 గంటల సమయంలో అల్పాహారంగా రెండు ఇడ్లీలతోపాటు గుడ్లు తీసుకుంటారని అన్నారు. మధ్యాహ్న భోజనంలో అన్నంతోపాటు కూరగాయలు, పండ్లు, ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని ఇష్టపడతారని చెప్పారు. రాత్రి భోజనం చాలా తేలికగా ఉంటుందన్నారు. ఎక్కువగా సూప్ లేదా సలాడ్ వంటివి తీసుకుంటారని తెలిపారు.ఆయన ఫిట్‌నెస్ కోసం రుచిలేని ఆహారాన్ని బలవంతంగా తినే రకం కాదని ఫిట్‌నెస్ ట్రెయినర్ అన్నారు. తనకు ఇష్టమైన సంప్రదాయ దక్షిణ భారత వంటకాలనే పరిమితంగా తీసుకుంటారని చెప్పారు. జంక్ ఫుడ్‌కు పూర్తిగా దూరంగా ఉంటారన్నారు. అప్పుడప్పుడు ఇష్టమైన మటన్ బిర్యానీని ఆస్వాదిస్తారని, అలాగే శక్కరై పొంగల్ వంటి సంప్రదాయ తీపి వంటకాలను కూడా అప్పుడప్పుడు రుచి చూస్తారని చెప్పారు.ఆహార నియమాలతోపాటు వ్యాయామానికి కూడా విజయ్ అంతే ప్రాధాన్యత ఇస్తారని నరేష్ కుమార్ చెప్పారు. ఒకవేళ జిమ్‌కు వెళ్లడం సాధ్యం కాకపోతే రోజువారీ శారీరక శ్రమను పెంచుకుంటారన్నారు. తీవ్రమైన కసరత్తుల కన్నా నిలకడగా వ్యాయామం చేయడానికే ఆయన మొగ్గు చూపుతారని, ఈ సమతుల్య జీవనశైలే ముఖ్యమంత్రిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన శక్తిని అందిస్తుందని విజయ్ సన్నిహితులు చెబుతున్నారు.

## ఉగ్రవాదంపై భారత్ రెడ్‌లైన్ గీసుకుంది.. అమెరికాకు జైశంకర్ ఇన్‌డైరెక్ట్ వార్నింగ్..!

**న్యూఢిల్లీ:** భారత్–అమెరికా సంబంధాలపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం పై భారత్ ఆందోళనలను భాగస్వామ్య దేశాలు గుర్తిం చకపోతే, అది ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతి కూల ప్రభావం చూపుతుందని స్పష్ట ంచేశారు. ఉగ్రవాదం విషయ ంలో భారత్ ఒక 'రెడ్ లైన్ గీసుకుందని, ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాకిస్థాన్ పట్ల అమెరి కా సానూకూల ధోరణి కనబరుస్తున్న నేపథ్య ంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరిం చుకున్నాయి.ఐక్యరాజ్యసమి ితి సర్వప్రతినిధి సభ ఉన్నతస్థాయి సమావేశాల అనంతరం న్యూయా ర్క్‌లో 'ఏషియా సొసైటీ' నిర్వహించిన కార్యక్ర మంలో జైశంకర్ ప్రసంగించారు. దశాబ్దాలుగా పొరుగు దేశం ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానం గా మార్చుకుని భారత్‌ను లక్ష్యంగా చేసుకుం టోందంటూ పాకిస్థాన్ పేరును ప్రస్తావించకుం డానే జైశంకర్ దుయ్యబట్టారు. అత్యంత కీలకమైన ఉగ్రవాద సమస్యపై మా భాగస్వామ్య దేశాల నుంచి సరైన అవగాహన, సానుభూతి లభించకపోతే అది కచ్చితంగా ఇబ్బందులకు దారితీస్తుందని అన్నారు. మా ప్రాథమిక ఆందోళనలను విస్మరిస్తే సంబంధాలపై ఆ

## 48 గంటల్లోగా ఆయన తప్పుకోకపోతే 'జంతర్ మంతర్ 2.0' తరహాలో దేశవ్యాప్త ఆందోళనలు చేపడతామని CJP వార్నింగ్?

**న్యూ ఢిల్లీ :** సర్ వివాదం వేళ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్?ను తొలగించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది కాంగ్రెస్?.రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయాల వద్ద నిరసన ర్యాలీలు నిర్వహించాలని అన్ని పీసీసీలను ఆదేశించింది. అలాగే, సెప్టెంబర్ 29న అన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీలు తమ సంబంధిత జిల్లా కలెక్టరేట్ల వద్ద భారీ నిరసన ర్యాలీలను నిర్వహించాలని సూచించింది. జ్ఞానేష్ కుమార్?ను తక్షణం అరెస్టు, పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలకు పిలుపునిచ్చింది. దీంతో పాటు ఆయన హయాంలో తీసుకున్న నిర్ణయాలు, ఓటర్ల జాబితా మార్పులపై స్వతంత్ర సమీక్ష నిర్వహించాలని కోరింది."బీజేపీ నియంత్రణలోని జజుజ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలో జరుగుతున్న 'భారీ ఓట్ల చోరీ' వ్యవహారాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మొదటి రోజు నుంచే ఎండగడుతున్నారు. బుధవారం సంచలన విషయాలు



వెలుగులోకి వచ్చిన తర్వాత జ్ఞానేష్ కుమార్ "దేశద్రోహ" చర్యలు బహిర్గతమయ్యాయి. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఆయన చేసిన దేశ వ్యతిరేక చర్యలకుగాను తప్పక అరెస్టు చేయాలి. ఈ కీలక అంశంపై కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్తుంది. ఆయనను తక్షణమే అరెస్టు చేయాలి, పదవి నుంచి తొలగించాలి. జ్ఞానేష్ హయాంలో తీసుకున్న నిర్ణయాలు, ఓటర్ల జాబితా మార్పులపై సమగ్రమైన, స్వతంత్ర సమీక్ష జరగాలని గట్టిగా డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 25న రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయాల వద్ద భారీ నిరసన ర్యాలీలు నిర్వహించాలని అన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలను () ఆదేశించాం. నిరసనల్లో భాగంగా రెండో దశలో సెప్టెంబర్ 28న అన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీలు () తమ సంబంధిత జిల్లా కలెక్టరేట్ల వద్ద ఇలాంటి భారీ నిరసన ర్యాలీలను నిర్వహిస్తాయి. జ్ఞానేష్‌ను తొలగించాలి, ఆయన తీసుకున్న నిర్ణయాలన్నింటినీ రద్దు చేయాలి. ఆయనను తొలగించి జైలుకు పంపే వరకు మా డిమాండ్లన్నీ నెరవేరే వరకు మా నిరసనలు అవిశ్రాంతంగా కొనసాగుతాయి.'

## సీఎన్ఎన్, పొలిటికో జర్నలిస్టులకు వైట్‌హౌస్ ప్రవేశం పునరుద్ధరించాలి



**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సీఎన్ఎన్, ఎంఎస్ నౌ, పొలిటికో మీడియా సంస్థల జర్నలిస్టులకు వైట్‌హౌస్ ప్రవేశాన్ని నిషేధించిన నిర్ణయాన్ని ఫెడరల్ న్యాయమూర్తి తిప్పికొట్టారు. ఈ నిషేధం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ, వెంటనే ప్రెస్ పాసులు పునరుద్ధరించాలని ఆదేశించారు. యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి టిమ్ కెల్లీ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 18న ట్రంప్ ప్రకటించిన నిషేధాన్ని సవాలు చేస్తూ ఈ మూడు సంస్థలు దాఖలు చేసిన దావాలో ఈ తీర్పు వెలువడింది. 14 రోజుల పాటు నిషేధాన్ని అమలు చేయవద్దని, ప్రెస్ పాసులు వెంటనే ఇవ్వాలని ఆదేశించారు.జాతీయ భద్రత కారణాలతో నిషేధం విధించినట్లు ప్రభుత్వం వాదించినా, దానికి ఆధారాలు లేవని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ట్రంప్ స్వయంగా ఈ మీడియా సంస్థలు 'అబద్ధాలు, నెగిటివ్ రిపోర్టింగ్' చేస్తున్నాయని చెప్పి నిషేధించారని పేర్కొన్నారు. ఫస్ట్ అమెండ్‌మెంట్ కింద ప్రెస్ స్వేచ్ఛకు భంగం కలిగిందని, డ్యూ ప్రాసెస్ లేకుండా నిషేధం విధించారని జర్నలిస్టులు వాదించారు. ఈ న్యాయపోరాటం నవంబర్ 3న జరిగే మిడ్‌టర్మ్ ఎన్నికలకు కొన్ని వారాల ముందు వచ్చింది. ప్రెస్ ఫ్రీడమ్ సంస్థలు, అనేక మీడియా గ్రూపులు ఈ మూడు సంస్థలకు మద్దతు ప్రకటించాయి.

## అసోం రైఫిల్స్ దళాలపై ఉగ్రవాదుల కాల్పులు.. ఒకరు మృతి.. నలుగురికి గాయాలు



**అరుణాచల్ ప్రదేశ్ :** అరుణాచల్ ప్రదేశ్ లో దారుణం జరిగింది. భద్రతా దళాల్లో కీలక విభాగమైన అసోం రైఫిల్స్ బృందాలపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఒక జవాన్ మృతిచెందగా, మరో నలుగురు గాయపడ్డారు. ఈ ఘటన అరుణాచల్ ప్రదేశ్, చంగ్లాంగ్ జిల్లాలో ఇండియా–మయన్మార్ సరిహద్దులో మంగళవారం జరిగింది.ఉదయం 6.30 గంటల సమయంలో 21 అసోం రైఫిల్స్ బృందానికి చెందిన జవాన్లు నాంపోంగ్ నల్లా ప్రాంతంలో సాధారణ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇది ఇండియా–మయన్మార్ సరిహద్దు కావడంతో ఇక్కడ కంచె ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో తనిఖీ నిర్వహిస్తుండగా ఉగ్రవాదులు ఉన్నట్లుండి అసోం సైనిక దళాలపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో హవిల్దార్ జంఖోకాయ్ కుకి (42) అనే జవాన్ మరణించాడు. మరో నలుగురు గాయపడ్డారు. వెంటనే క్షతగాత్రులను చికిత్స కోసం వెంటనే ఆస్పత్రికి తరలించారు.ఘటన జరిగిన వెంటనే భద్రతా బలగాలు ఈ ప్రాంతంలో భారీ స్థాయిలో మోహరించారు. భద్రతను కట్టుదిట్టం చేశారు. ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఎన్ఎస్‌సీఎన్ (కే–వైఏ) అనే ఉగ్రవాద సంస్థ ఈ కాల్పులు జరిపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, ఈ విషయంలో అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మరోవైపు ఈ కాల్పుల ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని స్థానిక పోలీసులు తెలిపారు.

## మోదీ రాజీనామా చేయాలి- సీఈసీని వెంటనే తొలగించాలి

**న్యూఢిల్లీ:** ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితాలో మార్పులపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో మండిప ˇడింది. ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తీవ్ర ఆరోప ణలు చేశారు. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై ప్రధానికి పూర్తి సమాచారం ఉందని, ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవా ల్సిన బాధ్యత ఆయనపై ఉందని అన్నారు. ప్రధాని పదవిలో కొనసాగేందుకు మోదీకి నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు. మంగళవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, ప్రియాంక గాంధీ వాద్రా తదితరులు హాజరయ్యారు. దాదాపు రెండున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో ఎన్నికల సంఘం, ఓటర్ల జాబితా, ఎస్ఐఆర్‌పై ప్రధానంగా చర్చించారు. మొత్తం 68 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. 'సీఈసీని తొలగించాలి'ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలని కాంగ్రెస్




డిమాండ్ చేసింది. సీఈసీకి ఇకపై నైతిక, సంస్థాగత అధికారం లేదని సీడబ్ల్యూసీ తీర్మానంలో పేర్కొంది. ఎస్ఐఆర్‌ను వెంటనే నిలిపివేయాలని కూడా కోరింది. ఎస్ఐఆర్ ద్వారా ఓటర్ల జాబితాలో పెద్ద సంఖ్యలో పేర్లు తొలగించారని కాంగ్రెస్ ఆరోపించింది. తొలగించినట్లు చెబుతున్న 13 కోట్ల 30 లక్షల మంది ఓటర్ల పేర్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కోరింది.'మ్యాచ్ ఫిక్సింగ్ ఎన్నికలు'ఎన్నికల సంఘం, ప్రధాని–హోంమంత్రి వ్యవస్థ మధ్య మ్యాచ్‌ఫిక్సింగ్ జరుగుతోందని జైరాం రమేశ్ ఆరోపించారు. దేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగడం లేదని అన్నారు. ఎన్నికలపై రాహుల్ గాంధీ గతంలో లేవనెత్తిన అంశాలు ఇప్పుడు మరింత ప్రాధాన్యం సంతరించు కున్నాయని చెప్పారు. హరియాణా, కర్ణాటక, మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించి రాహుల్ గాంధీ గతంలో పలు ప్రశ్నలు లేవనెత్తారని జైరాం రమేశ్ తెలిపారు. గత 18–19 నెలలుగా ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై రాహుల్ గాంధీ ఆధారాలను ప్రజల ముందు ఉంచుతు న్నారని చెప్పారు. ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలు, ఆదేశాలపై గత పది నెలల్లో పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఓ మీడియా కథనం పేర్కొంది. ఈ అంశాన్ని కూడా కాంగ్రెస్ సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చించింది. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు క్యాబినెట్ కార్యదర్శికి తమ అభిప్రాయాలను తెలియజేశారని కేసీ వేణుగోపాల్ అన్నారు. ఈ విషయం ప్రధాని దృష్టికి కూడా వెళ్లిందని చెప్పారు.ఎన్నికల సంఘం అంతర్గత వ్యవహారాలపై ప్రధానికి సమాచారం ఉన్నందున, ఈ విషయంలో ఆయన జోక్యం చేసుకోవాల్సిన బాధ్యత ఉంద న్నారు. జ్ఞానేశ్ కుమార్ చర్యలు ప్రధాని నరేంద్ర మోదీ సమ్మతి లేకుండా జరిగే అవకాశం లేదని ఆరోపించారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం తమ నిర్ణయాలన్నీ చట్టపరమైన ప్రక్రియ ప్రకారమే జరుగుతున్నాయని చెబుతోంది. ఒక సంస్థలో నిర్ణయాలు తీసుకునే సమయంలో భిన్నాభిప్రా యాలు వ్యక్తం కావడం సాధారణమేనని స్పష్టం చేసింది. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలకు చట్టపరమైన ఆధారం ఉందని పేర్కొంది.ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ ఇకపై దేశవ్యాప్తంగా ఉద్యమించాలని నిర్ణయించింది. పార్లమెంట్‌లో, కోర్టుల్లో, ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని సీడబ్ల్యూసీ తీర్మానంలో పేర్కొంది. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై బుధవారం కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు సమావేశం కానున్నాయి. ఆ సమావేశంలో తదుపరి కార్యాచరణపై ఉమ్మడి నిర్ణయం తీసుకోనున్నట్లు కాంగ్రెస్ తెలిపింది.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# సీఈసీ జ్ఞానేశ కుమార్‌ను సస్పెండ్ చేయాలంటూ పిటిషన్



**న్యూఢిల్లీ:** సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాలపై సందేహాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అందులో ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్న జ్ఞానేశ్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని పిటిషనర్ కోరారు. కాగా, ఈ పిటిష న్‌పై వచ్చేవారం విచారణ చేపట్టే ందుకు సుప్రీం కోర్టు అంగీకరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయ మూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ముందుకు ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ తన వాదనలు వినిపిస్తూ, "చట్టం ప్రకారం, ఎన్నికల సంఘం నిర్ణయాలు ఏకగ్రీవంగా లేదా మెజారిటీతో మాత్రమే జరగాలి. కానీ ఎన్నికల సంఘం పనితీరు చూస్తుంటే, నిర్ణయాలు ఏకగ్రీవంగా ఉన్నాయా అనే సందేహం కలుగుతోంది. ఒకవేళ కమిషన్ ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకోకపోతే, అది తీవ్రమైన విషయం. ఎస్ఐఆర్ ప్రక్రియపై సీఈసీ ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని, మిగతా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేశారని పత్రికల్లో వచ్చింది. అందుకే దీనిపై త్వరగా విచారణ చేపట్టాలని కోరుతున్నాను" అని ఆయన అన్నారు. ఈ వాదనలు విన్న ధర్మాసనం వచ్చే వారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు అంగీకరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద రాకేశ్ కుమార్ సింగ్ అనే వ్యక్తి? ఈ పిటిషన్ దాఖలు చేశారు. అందులో ఆర్టికల్ 324 ప్రకారం సంక్రమించిన అధికారాలను ఎన్నికల కమిషన్ ఒక బహుళ సభ్యుల సంస్థగానే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. 'ప్రధాన ఎన్నికల కమిషనం (సీఈసీ) ఏకపక్షంగా ఆ అధికారాలను వినియోగించ కూడదు' అని ప్రకటించాలని ఆయన సుప్రీం కోర్టును కోరారు. ఇంతకీ ఏం జరిగిందిఈసీఐ పేరుతో తీసుకున్న వివిధ నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్?బీర్? సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు వ్యక్తం చేశారని పత్రికల్లో వచ్చింది. జ్ఞానేశ్ కుమార్ వ్యక్తిగతంగా, ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాలపై, వీరిద్దరూ కలిసి 2025 అక్టోబర్ నుంచి 2026 మధ్య కనీసం 14 అభ్యంతరాలు వ్యక్తం చేశారని అందులో ఉంది. ఈ నేపథ్యంలోనే రాకేశ్ కుమార్ సింగ్ సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ వేశారు. సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టం, 2023లోని సెక్షన్ 18 గురించి తన పిటిషన్‌లో రాకేశ్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. ఈ నిబంధన ప్రకారం, ఎన్నికల(నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) కమిషన్ తన విధివిధానాలను, పనులను ఏకగ్రీవంగా లేదా మెజారిటీతో నిర్వహించాలి. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల మధ్య ఉన్న భేదాభిప్రాయాలను మెజారిటీ నిర్ణయంతో పరిష్కరించుకోవాలి. అంటే, ముగ్గురు కమిషనర్ల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నప్పుడు మెజారిటీతో తీసుకున్న నిర్ణయమే ఫైనల్ కావాలి. అలా కాకుండా ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాలు, ఇచ్చిన ఉత్తర్వులు, ఆదేశాలు, ఇతర చర్యలను భారత ఎన్నికల కమిషన్? జారీ చేసిన అధికారిక ఉత్తర్వులుగా లేదా ప్రకటనలుగా పరిగణించకూడదు అని పిటిషనర్? పేర్కొన్నారు.'ఆర్టికల్ 324 ద్వారా ఎన్నికల సంఘానికి కొన్ని నిర్ణయాధికారులు సంక్రమించాయి. అయితే వాటిని ఏ అధికారంతో సీఈసీ జ్ఞానేశ్ కుమార్? వ్యక్తిగతంగా వినియోగించారు? దీని గురించి ఆయనను వివరణ కోరుతూ? 'క్వో వారంటో' రిట్ జారీ చేయాలి' అని పిటిషనర్ ధర్మాసనాన్ని కోరారు.నో అన్నీ ఏకాభిప్రాయంతో !కాగా, ం, సేవా నిబంధనలు, పదవీకాలం) వివాదంపై ఇప్పటికే ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. సెప్టెంబర్? 26న అత్యవసర సమావేశాన్ని నిర్వహించిన కేంద్ర ఎన్నికల సంఘం, దేశవ్యాప్తంగా చేపట్టిన ఎస్?ఐఆర్?కు సంబంధించిన అన్ని ఉత్తర్వులు ముగ్గురు ఎన్నికల కమిషనర్లు ఏకగ్రీవ ఆమోదంతోనే జారీ చేసినవేనని స్పష్టం చేసింది. అలాగే ఈసీ తీసుకున్న నిర్ణయాలు, ఫారం-6 సహా పలు అంశాలపై వివరణ ఇచ్చింది.

# రెండు ఇడ్లీలు, గుడ్లు, బిర్యానీ.. తమిళనాడు సీఎం ఫిట్‌నెస్ రహస్యం ఇదేనా..!



**చెన్నై:** తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ 52 ఏళ్ల వయసులోనూ ఎంతో ఫిట్‌గా చురుగ్గా ఉంటారు. ఆయన అంత ఫిట్‌గా ఉండటానికి గల కారణాలను ఆయన ఫిట్‌నెస్ ట్రెయినర్ నరేశ్ కుమార్ వెల్లడించారు. కఠినమైన డైట్ నియమాలు, ఖరీదైన ఆహార పద్ధతులకు బదులుగా.. విజయ్ సాధారణ ఇంటి భోజనం, క్రమమైన వ్యాయామంతోనే తన ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని ఆయన వివరించారు. ఈ సింపుల్ విధానమే విజయ్ ఫిట్‌నెస్ మంత్రమని స్పష్టంచేశారు.విజయ్ దినచర్య చాలా నిలకడగా ఉంటుందని నరేష్ కుమార్ చెప్పారు. సాధారణంగా ఉదయం 5:30 నుంచి 6 గంటల మధ్య నిద్రలేస్తారని, ఉదయం 9 గంటల సమయంలో అల్పాహారంగా రెండు ఇడ్లీలతోపాటు గుడ్లు తీసుకుంటారని అన్నారు. మధ్యాహ్న భోజనంలో అన్నంతోపాటు కూరగాయలు, పండ్లు, ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని ఇష్టపడతారని చెప్పారు. రాత్రి భోజనం చాలా తేలికగా ఉంటుందన్నారు. ఎక్కువగా సూప్ లేదా సలాడ్ వంటివి తీసుకుంటారని తెలిపారు.ఆయన ఫిట్‌నెస్ కోసం రుచిలేని ఆహారాన్ని బలవంతంగా తినే రకం కాదని ఫిట్‌నెస్ ట్రెయినర్ అన్నారు. తనకు ఇష్టమైన సంప్రదాయ దక్షిణ భారత వంటకాలనే పరిమితంగా తీసుకుంటారని చెప్పారు. జంక్ ఫుడ్‌కు పూర్తిగా దూరంగా ఉంటారన్నారు. అప్పుడప్పుడు ఇష్టమైన మటన్ బిర్యానీని ఆస్వాదిస్తారని, అలాగే శక్కరై పొంగల్ వంటి సంప్రదాయ తీపి వంటకాలను కూడా అప్పుడప్పుడు రుచి చూస్తారని చెప్పారు.ఆహార నియమాలతోపాటు వ్యాయామానికి కూడా విజయ్ అంతే ప్రాధాన్యత ఇస్తారని నరేష్ కుమార్ చెప్పారు. ఒకవేళ జిమ్‌కు వెళ్లడం సాధ్యం కాకపోతే రోజువారీ శారీరక శ్రమను పెంచుకుంటారన్నారు. తీవ్రమైన కసరత్తుల కన్నా నిలకడగా వ్యాయామం చేయడానికే ఆయన మొగ్గు చూపుతారని, ఈ సమతుల్య జీవనశైలే ముఖ్యమంత్రిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన శక్తిని అందిస్తుందని విజయ్ సన్నిహితులు చెబుతున్నారు.

# ఉగ్రవాదంపై భారత్ రెడ్‌లైన్ గీసుకుంది.. అమెరికాకు జైశంకర్ ఇన్‌డైరెక్ట్ వార్నింగ్..!



**న్యూఢి ల్లీ:** భారత్–అమెరికా సంబంధాలపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం పై భారత్ ఆందోళనలను భాగస్వామ్య దేశాలు గుర్తిం చకపోతే, అది ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతి కూల ప్రభావం చూపుతుందని స్పష్ట ంచేశారు. ఉగ్రవాదం విషయ ంలో భారత్ ఒక 'రెడ్ లైన్ గీసుకుందని, ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాకిస్థాన్ పట్ల అమెరి కా సానుకూల ధోరణి కనబరుస్తున్న నేపథ్య ంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరిం చుకున్నాయి.ఐక్యరాజ్యసవి ుతి సర్వప్రతినిధి సభ ఉన్నతస్థాయి సమావేశాల అనంతరం న్యూయా ర్క్‌లో 'ఏషియా సొసైటీ' నిర్వహించిన కార్యక్ర మంలో జైశంకర్ ప్రసంగించారు. దశాబ్దాలుగా పొరుగు దేశం ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానం గా మార్చుకుని భారత్‌ను లక్ష్యంగా చేసుకుం టోందంటూ పాకిస్థాన్ పేరును ప్రస్తావించకుం డానే జైశంకర్ దుయ్యబట్టారు. అత్యంత కీలకమైన ఉగ్రవాద సమస్యపై మా భాగస్వామ్య దేశాల నుంచి సరైన అవగాహన, సానుభూతి లభించకపోతే అది కచ్చితంగా ఇబ్బందులకు దారితీస్తుందని అన్నారు. మా ప్రాథమిక ఆందోళనలను విస్మరిస్తే సంబంధాలపై ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ వివాదంపై కాంగ్రెస్ కీలక భేటీ- సీఈసీ, కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ప్లాన్




**న్యూఢిల్లీ:** ఎన్నికల సంఘం వ్యవహారశైలి, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై కాం గ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేసేందుకు సిద్ధమవుతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి పెంచేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) మం గళవారం దిల్లీలో సమావేశమైంది. ఎన్నికల సం ఘం పనితీరు, ఎస్ఐఆర్ అమలు, ఓటర్ల జాబి తాలో పేర్ల చేర్పులు, తొలగింపులకు సంబ ంధించిన అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చిసు ్తన్నారు. ఈ వ్యవహారంపై దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, ఇతర ప్రతిపక్ష పార్టీలతో కలిసి ఉమ్మడి కార్యా చరణ రూపొందించడంపైనా కాంగ్రెస్ దృష్టి సారించింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరుగుతున్న ఈ భేటీకి మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్ తదితరులు హాజరయ్యారు.ప్రధాని మోదీ రాజీనామా చేయాలి : ఖర్గేసీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని ఈ సమావేశంలో ఖర్గే డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంలోనే భిన్నాభిప్రాయాలు వెలువడుతున్న నేపథ్యంలో సీఈసీ ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేలా సీఈసీపై ఒత్తిడి తెచ్చారన్న ఆరోపణల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కోరారు. ఎన్నికల జాబితాలు, ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉండేలా వ్యవస్థ పనిచే యాలని ఖర్గే అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వా మ్య వ్యవస్థల పరిరక్షణలో కాంగ్రెస్ తన బాధ్య తను నిర్వర్తిస్తుందని చెప్పారు.ఈ సమావేశంలో ఖర్గే ప్రధానంగా ఎన్నికల జాబితాలు, సర్ ప్రక్రియలో పారదర్శ కతకు సంబంధించిన ఐదు అంశాలను ప్రస్తావించారు. ఓటర్ల జాబితాలో జరిగిన ప్రతి మార్పుకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా బహిర్గతం చేయాలని ఆయన కోరారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించిన వారికి తమ అభ్యంతరాలను వ్యక్తం చేసేందుకు, అప్పీల్ చేసుకునేందుకు తగిన అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే రాజకీయ పార్టీలకు ఎన్నికల జాబితాలను సరళమైన ఫార్మాట్‌లో, తగిన సమయంలో అందించాలని సూచించారు. ఎక్కడైనా తీవ్రమైన అవకతవకలు గుర్తిస్తే స్వతంత్రంగా, నిర్దిష్ట కాలపరిమితిలో దర్యాప్తు చేపట్టాలని ఖర్గే కోరారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి సమాచారం దాచిపెట్టడం లేదన్న నమ్మకం ప్రజల్లో కలిగేలా మొత్తం వ్యవస్థను పారదర్శకంగా మార్చాలని అన్నారు.ఈసీలో భిన్నాభిప్రాయాలపై ప్రస్తావన రాజకీయ పార్టీలపై ఉందని అన్నారు. సర్, ఓటర్ల జాబితాలో అవకతవకలపై రాహుల్ గాంధీ గతంలో లేవనెత్తిన ఆరోపణలను కూడా ఖర్గే ప్రస్తావించారు.

# 48 గంటల్లోగా ఆయన తప్పుకోకపోతే 'జంతర్ మంతర్ 2.0' తరహాలో దేశవ్యాప్త ఆందోళనలు చేపడతామని CJP వార్నింగ్?



**న్యూ ఢిల్లీ:** సర్ వివాదం వేళ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్?ను తొలగించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది కాంగ్రెస్?.రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయాల వద్ద నిరసన ర్యాలీలు నిర్వహించాలని అన్ని పీసీసీలను ఆదేశించింది. అలాగే, సెప్టెంబర్ 29న అన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీలు తమ సంబంధిత జిల్లా కలెక్టరేట్ల వద్ద భారీ నిరసన ర్యాలీలను నిర్వహించాలని సూచించింది. జ్ఞానేష్ కుమార్?ను తక్షణం అరెస్టు, పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలకు పిలుపునిచ్చింది. దీంతో పాటు ఆయన హయాంలో తీసుకున్న నిర్ణయాలు, ఓటర్ల జాబితా మార్పులపై స్వతంత్ర సమీక్ష నిర్వహించాలని కోరింది."బీజేపీ నియంత్రణలోని జజుజ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలో జరుగుతున్న 'భారీ ఓట్ల చోరీ' వ్యవహారాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మొదటి రోజు నుంచే ఎండగడుతున్నారు. బుధవారం సంచలన విషయాలు వెలుగులోకి వచ్చిన తర్వాత జ్ఞానేష్ కుమార్ "దేశద్రోహ" చర్యలు బహిర్గతమయ్యాయి. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఆయన చేసిన దేశ వ్యతిరేక చర్యలకుగాను తప్పక అరెస్టు చేయాలి. ఈ కీలక అంశంపై కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్తుంది. ఆయనను తక్షణమే అరెస్టు చేయాలి, పదవి నుంచి తొలగించాలి. జ్ఞానేష్ హయాంలో తీసుకున్న నిర్ణయాలు, ఓటర్ల జాబితా మార్పులపై సమగ్రమైన, స్వతంత్ర సమీక్ష జరగాలని గట్టిగా డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 25న రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయాల వద్ద భారీ నిరసన ర్యాలీలు నిర్వహించాలని అన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలను () ఆదేశించాం. నిరసనల్లో భాగంగా రెండో దశలో సెప్టెంబర్ 28న అన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీలు () తమ సంబంధిత జిల్లా కలెక్టరేట్ల వద్ద ఇలాంటి భారీ నిరసన ర్యాలీలను నిర్వహిస్తాయి. జ్ఞానేష్‌ను తొలగించాలి, ఆయన తీసుకున్న నిర్ణయాలన్నింటినీ రద్దు చేయాలి. ఆయనను తొలగించి జైలుకు పంపే వరకు మా డిమాండ్లన్నీ నెరవేరే వరకు మా నిరసనలు అవిశ్రాంతంగా కొనసాగుతాయి.'

# సీఎన్ఎన్, పొలిటికో జర్నలిస్టులకు వైట్‌హౌస్ ప్రవేశం పునరుద్ధరించాలి



**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సీఎన్ఎన్, ఎంఎస్ నౌ, పొలిటికో మీడియా సంస్థల జర్నలిస్టులకు వైట్‌హౌస్ ప్రవేశాన్ని నిషేధించిన నిర్ణయాన్ని ఫెడరల్ న్యాయమూర్తి తిప్పికొట్టారు. ఈ నిషేధం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ, వెంటనే ప్రెస్ పాసులు పునరుద్ధరించాలని ఆదేశించారు. యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి టిమ్ కెల్లీ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 18న ట్రంప్ ప్రకటించిన నిషేధాన్ని సవాలు చేస్తూ ఈ మూడు సంస్థలు దాఖలు చేసిన దావాలో ఈ తీర్పు వెలువడింది. 14 రోజుల పాటు నిషేధాన్ని అమలు చేయవద్దని, ప్రెస్ పాసులు వెంటనే ఇవ్వాలని ఆదేశించారు.జాతీయ భద్రత కారణాలతో నిషేధం విధించినట్లు ప్రభుత్వం వాదించినా, దానికి ఆధారాలు లేవని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ట్రంప్ స్వయంగా ఈ మీడియా సంస్థలు 'అబద్ధాలు, నెగిటివ్ రిపోర్టింగ్' చేస్తున్నాయని చెప్పి నిషేధించారని పేర్కొన్నారు. ఫస్ట్ అమెండ్‌మెంట్ కింద ప్రెస్ స్వేచ్ఛకు భంగం కలిగిందని, డ్యూ ప్రాసెస్ లేకుండా నిషేధం విధించారని జర్నలిస్టులు వాదించారు. ఈ న్యాయపోరాటం నవంబర్ 3న జరిగే మిడ్‌టర్మ్ ఎన్నికలకు కొన్ని వారాల ముందు వచ్చింది. ప్రెస్ ఫ్రీడమ్ సంస్థలు, అనేక మీడియా గ్రూపులు ఈ మూడు సంస్థలకు మద్దతు ప్రకటించాయి.

# అసోం రైఫిల్స్ దళాలపై ఉగ్రవాదుల కాల్పులు.. ఒకరు మృతి.. నలుగురికి గాయాలు



**అరుణాచల్ ప్రదేశ్ :** అరుణాచల్ ప్రదేశ్ లో దారుణం జరిగింది. భద్రతా దళాల్లో కీలక విభాగమైన అసోం రైఫిల్స్ బృందాలపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఒక జవాన్ మృతిచెందగా, మరో నలుగురు గాయపడ్డారు. ఈ ఘటన అరుణాచల్ ప్రదేశ్, చంగ్లాంగ్ జిల్లాలో ఇండియా–మయన్మార్ సరిహద్దులో మంగళవారం జరిగింది.ఉదయం 6.30 గంటల సమయంలో 21 అసోం రైఫిల్స్ బృందానికి చెందిన జవాన్లు నాంపోంగ్ నల్లా ప్రాంతంలో సాధారణ పెట్రోలింగ్ నిర్వహిస్తుం డగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇది ఇండియా–మయన్మార్ సరిహద్దు కావడంతో ఇక్కడ కంచె ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రాంతం లో తనిఖీ నిర్వహిస్తుండగా ఉగ్రవాదులు ఉన్నట్లుండి అసోం సైనిక దళాలపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో హవిల్దార్ జంఖోకాయ్ కుకి (42) అనే జవాన్ మరణించాడు. మరో నలుగురు గాయపడ్డారు. వెంటనే క్షతగాత్రులను చికిత్స కోసం వెంటనే ఆస్పత్రికి తరలించారు.ఘటన జరిగిన వెంటనే భద్రతా బలగాలు ఈ ప్రాంతంలో భారీ స్థాయిలో మోహరించారు. భద్రతను కట్టుదిట్టం చేశారు. ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఎన్ఎస్‌సీఎన్ (కే–వైఏ) అనే ఉగ్రవాద సంస్థ ఈ కాల్పులు జరిపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, ఈ విషయంలో అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మరోవైపు ఈ కాల్పుల ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని స్థానిక పోలీసులు తెలిపారు.

# మోదీ రాజీనామా చేయాలి- సీఈసీని వెంటనే తొలగించాలి




**న్యూఢిల్లీ:** ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితాలో మార్పులపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో మండిప ్డింది. ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తీవ్ర ఆరోప ణలు చేశారు. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై ప్రధానికి పూర్తి సమాచారం ఉందని, ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవా ల్సిన బాధ్యత ఆయనపై ఉందని అన్నారు. ప్రధాని పదవిలో కొనసాగేందుకు మోదీకి నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు. మంగళవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, ప్రియాంక గాంధీ వాద్రా తదితరులు హాజరయ్యారు. దాదాపు రెండున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో ఎన్నికల సంఘం, ఓటర్ల జాబితా, ఎస్ఐఆర్‌పై ప్రధానంగా చర్చించారు. మొత్తం 68 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.'సీఈసీని తొలగించాలి'ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. సీఈసీకి ఇకపై నైతిక, సంస్థాగత అధికారం లేదని సీడబ్ల్యూసీ తీర్మానంలో పేర్కొంది. ఎస్ఐఆర్‌ను వెంటనే నిలిపివేయాలని కూడా కోరింది. ఎస్ఐఆర్ ద్వారా ఓటర్ల జాబితాలో పెద్ద సంఖ్యలో పేర్లు తొలగించారని కాంగ్రెస్ ఆరోపించింది. తొలగించినట్లు చెబుతున్న 13 కోట్ల 30 లక్షల మంది ఓటర్ల పేర్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కోరింది.'మ్యాచ్ ఫిక్సింగ్ ఎన్నికలు'ఎన్నికల సంఘం, ప్రధాని–హోంమంత్రి వ్యవస్థ మధ్య మ్యాచ్‌ఫిక్సింగ్ జరుగుతోందని జైరాం రమేశ్ ఆరోపించారు. దేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగడం లేదని అన్నారు. ఎన్నికలపై రాహుల్ గాంధీ గతంలో లేవనెత్తిన అంశాలు ఇప్పుడు మరింత ప్రాధాన్యం సంతరించు కున్నాయని చెప్పారు. హరియాణా, కర్ణాటక, మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించి రాహుల్ గాంధీ గతంలో పలు ప్రశ్నలు లేవనెత్తారని జైరాం రమేశ్ తెలిపారు. గత 18–19 నెలలుగా ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై రాహుల్ గాంధీ ఆధారాలను ప్రజల ముందు ఉంచుతు న్నారని చెప్పారు. ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలు, ఆదేశాలపై గత పది నెలల్లో పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఓ మీడియా కథనం పేర్కొంది. ఈ అంశాన్ని కూడా కాంగ్రెస్ సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చించింది. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు క్యాబినెట్ కార్యదర్శికి తమ అభిప్రాయాలను తెలియజేశారని కేసీ వేణుగోపాల్ అన్నారు. ఈ విషయం ప్రధాని దృష్టికి కూడా వెళ్లిందని చెప్పారు.ఎన్నికల సంఘం అంతర్గత వ్యవహారాలపై ప్రధానికి సమాచారం ఉన్నందున, ఈ విషయంలో ఆయన జోక్యం చేసుకోవాల్సిన బాధ్యత ఉంద న్నారు. జ్ఞానేశ్ కుమార్ చర్యలు ప్రధాని నరేంద్ర మోదీ సమ్మతి లేకుండా జరిగే అవకాశం లేదని ఆరోపించారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం తమ నిర్ణయాలన్నీ చట్టపరమైన ప్రక్రియ ప్రకారమే జరుగుతున్నాయని చెబుతోంది. ఒక సంస్థలో నిర్ణయాలు తీసుకునే సమయంలో భిన్నాభిప్రా యాలు వ్యక్తం కావడం సాధారణమేనని స్పష్టం చేసింది. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలకు చట్టపరమైన ఆధారం ఉందని పేర్కొంది.ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ ఇకపై దేశవ్యాప్తంగా ఉద్యమించాలని నిర్ణయించింది. పార్లమెంట్‌లో, కోర్టుల్లో, ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని సీడబ్ల్యూసీ తీర్మానంలో పేర్కొంది. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై బుధవారం కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు సమావేశం కానున్నాయి. ఆ సమావేశంలో తదుపరి కార్యాచరణపై ఉమ్మడి నిర్ణయం తీసుకోనున్నట్లు కాంగ్రెస్ తెలిపింది.

# సంపాదకీయం



## వందేమాతరం పాడకుంటే శిక్షిస్తారా?

న్యూఢిల్లీ: వందేమాతరం గానం విషయంలో వ్యక్తిగత మనస్సాక్షి, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, మత స్వేచ్ఛ వంటి రాజ్యాంగపరమైన హక్కులపై సుప్రీంకోర్టు పరిశీలన చేపట్టింది. మనస్సాక్షి కారణంగా వందేమాతరం పాడేందుకు అభ్యంతరం వ్యక్తం చేసిన వ్యక్తిని కేవలం ఆ కారణంతో దోషిగా పరిగణించి శిక్షించవచ్చా? అనే అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో గతంలో జాతీయ గీతం విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన కీలక తీర్పును కూడా కోర్టు పరిగణనలోకి తీసుకుంది. **బిజో ఇమ్మాన్యుయేల్ కేసు ప్రస్తావన** 1986లో కేరళకు చెందిన బిజో ఇమ్మాన్యుయేల్, బినుమోల్, బిందు ఇమ్మాన్యుయేల్ అనే ముగ్గురు విద్యార్థులు జాతీయ గీతం ఆలపించే సమయంలో గౌరవంగా నిలబడేవారు. అయితే వారు జాతీయ గీతాన్ని పాడకపోవడంతో పాఠశాల నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు వరకు వెళ్లగా, జాతీయ గీతాన్ని పాడకపోయినా దానికి గౌరవం చూపుతూ నిలబడటం మాత్రమేనైతే, అందుకు విద్యార్థులపై చర్యలు తీసుకోవడం సముచితం కాదని కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం జాతీయ పతాకం, జాతీయ గీతాన్ని గౌరవించడం ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యాల్లో ఒకటని కోర్టు గుర్తుచేసింది. అయితే గౌరవం చూపడం, తప్పనిసరిగా పాట పాడడం రెండూ ఒకటేనని చెప్పలేమని గత తీర్పు స్పష్టం చేసింది. కేవలం పాట పాడలేదనే కారణంతో క్రిమినల్ చర్యలు తీసుకోవడం రాజ్యాంగ హక్కుల పరిధిలో ప్రశ్నార్థకమవుతుందని పేర్కొంది. **వందేమాతరంపై ప్రధాన ప్రశ్న** ప్రస్తుతం వందేమాతరం విషయంలోనూ ఇదే తరహా ప్రశ్నలు ముందుకు వచ్చాయి. మతపరమైన లేదా మనస్సాక్షికి సంబంధించిన కారణాలతో ఒక వ్యక్తి వందేమాతరం పాడేందుకు నిరాకరిస్తే, అతడి హక్కులను చట్టం పరిరక్షిస్తుందా? అనే అంశాన్ని సుప్రీంకోర్టు పరిశీలిస్తోంది. కర్ణాటక సంగీత గాయకుడు, రచయిత టి.ఎం. కృష్ణ ఈ అంశంపై కోర్టులో తన వాదనలు వినిపించారు. వందేమాతరంలోని మొత్తం ఆరు చరణాలను తప్పనిసరిగా పాడాలని ఆదేశించడం దేశంలోని లౌకిక స్వభావంతో పాటు భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, మనస్సాక్షి స్వేచ్ఛ, సమానత్వం, మత స్వేచ్ఛ వంటి రాజ్యాంగ హక్కులకు సంబంధించిన ప్రశ్నలను లేవనెత్తుతుందని ఆయన వాదించారు. ఈ అంశాలను పరిశీలించేందుకు కోర్టు అంగీకరించింది. **స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రత్యేక స్థానం** వందేమాతరం భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ప్రత్యేకమైన స్థానం కలిగిన గేయం. బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ గీతం స్వాతంత్ర్య పోరాట సమయంలో ప్రజల్లో జాతీయ భావనను, చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. స్వాతంత్ర్య సమరయోధులు ఈ గేయాన్ని ఆలపిస్తూ ప్రజలను ఉద్యమం వైపు సమీకరించేవారు. అయితే గేయంలోని తరువాతి చరణాల్లో హిందూ దేవతల ప్రస్తావనలు ఉండటంతో, మతపరమైన వైవిధ్యం కలిగిన దేశంలో అందరూ సమానంగా స్వీకరించేలా మొదటి రెండు చరణాలకే ప్రాధాన్యం ఇవ్వాలనే నిర్ణయం 1937లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చర్చల అనంతరం తీసుకున్నట్లు సంపాదకీయం పేర్కొంది. మొదటి రెండు చరణాలపై పెద్దగా అభ్యంతరాలు లేవని కూడా ప్రస్తావించింది. **జాతీయ గీతంతో సమాన గౌరవం** రాజ్యాంగ సభలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ వందేమాతరానికి జాతీయ గీతం జనగణమనతో సమానమైన గౌరవం ఇవ్వాలని ప్రకటించిన చారిత్రక సందర్భాన్ని కూడా సంపాదకీయం గుర్తుచేసింది. కాలక్రమంలో జాతీయ చిహ్నాల విషయంలో చట్టపరమైన రక్షణలు, ప్రభుత్వ ఆదేశాలు తదితర అంశాలు తెరపైకి వచ్చాయి. 2026 జనవరి 28న కేంద్ర ప్రభుత్వం వందేమాతరంలోని మొత్తం ఆరు చరణాలను అధికారిక కార్యక్రమాల్లో తప్పనిసరిగా ఆలపించేలా ఆదేశాలు జారీ చేసినట్లు సంపాదకీయం పేర్కొంది. ఈ నేపథ్యంలో వ్యక్తిగత హక్కులు, ప్రభుత్వ ఆదేశాలు, జాతీయ గౌరవం మధ్య సమతుల్యత ఎలా ఉండాలన్న ప్రశ్న ప్రాధాన్యం సంతరించుకుంది. **రాజ్యాంగ హక్కులపై దృష్టి** వందేమాతరం విషయంలో ప్రస్తుత చర్చ కేవలం ఒక గేయాన్ని పాడాలా లేదా అన్న ప్రశ్నకే పరిమితం కాకుండా, ఒక ప్రజాస్వామ్య దేశంలో వ్యక్తి మనస్సాక్షికి ఎంతవరకు రక్షణ ఉంటుందన్న విస్తృత రాజ్యాంగ అంశాన్ని కూడా ముందుకు తెస్తోంది. భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, మత స్వేచ్ఛ, సమానత్వం వంటి హక్కులు ఒకవైపు, జాతీయ చిహ్నాలకు గౌరవం చూపాల్సిన పౌర బాధ్యత మరోవైపు ఉన్నాయి. ఈ రెండు అంశాల మధ్య చట్టపరమైన సమతుల్యతను ఎలా పాటించాలన్నది సుప్రీంకోర్టు పరిశీలనలో కీలక అంశంగా మారింది. వందేమాతరం భారత జాతీయోద్యమ చరిత్రలో ఎంతో ప్రాధాన్యమైన గేయమైనప్పటికీ, దాని గానం విషయంలో వ్యక్తిగత మనస్సాక్షి, రాజ్యాంగ హక్కులు, చట్టపరమైన బాధ్యతల పరిధి ఏమిటన్నది ఇప్పుడు న్యాయపరమైన చర్చకు వచ్చింది.

## ఇంటి పైకప్పే శక్తి కేంద్రం!

బొగ్గు, గ్యాస్ తదితర వనరులతో ఉత్పత్తి చేసిన విద్యుత్తుతో ఇవిని నడపడం ఒక మార్పు. అదే విద్యుత్తులో పెరుగుతున్న భాగాన్ని సూర్యుడి నుంచి పొందగలిగితే మరో మెట్టు. ఇంటి పైకప్పుపై సౌర విద్యుత్ ప్యానెళ్లు, ఇంటి వద్ద ఇవి ఛార్జర్, అవసరమైతే బ్యాటరీ నిల్వ, స్మార్ట్ మీటర్- ఇవన్నీ ఒకే వ్యవస్థగా పనిచేసే రోజులు దూరంలో లేవు. ఇప్పటికే ఆ దిశలో పునాది పడుతోంది. 2026 ఆగస్టు 12 నాటికి 'పిఎం సూర్య ఘర్' పథకం కింద 51.58 లక్షల కుటుంబాలు రూఫ్‌టాప్ సోలార్ ద్వారా లబ్ధి పొందుతున్నాయి. 14.8 గిగావాట్ల సామర్థ్యం ఏర్పాటు కాగా, దాదాపు 19 లక్షల కుటుంబాలకు సున్నా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మరోవైపు ఇవి రంగం కూడా వేగంగా విస్తరిస్తోంది. అంతర్జాతీయ ఇంధన సంస్థ 'ఐఇఎ' ప్రకారం 2025లో ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ కార్ల విక్రయాలు 2 కోట్లను దాటాయి. కొత్తగా అమ్ముడైన ప్రతి నాలుగు కార్లలో ఒకటి ఎలక్ట్రిక్ కారు. ఈ వాహనాల వినియోగం 2025లో రోజుకు సుమారు 12లక్షల బ్యారెళ్ల చమురు అవసరాన్ని భర్తీ చేసినట్లు ఐఇఎ అంచనా వేసింది. భారత్‌లో 2025లో ఎలక్ట్రిక్ కార్ల విక్రయాలు 75 శాతం పెరిగి 1.65 లక్షలకు చేరాయి. మొత్తం కార్ల విక్రయాల్లో వాటా దాదాపు నాలుగు శాతం. వీటిలో సుమారు 60 శాతం దేశీయంగా టాటా, మహీంద్రా సంస్థలు తయారు చేసినవేనని ఐఇఎ పేర్కొంది.

పిఎం ఈ-డ్రైవ్ పథకం కింద 2026 జూలై 22 నాటికి 23,22,878 ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రోత్సాహకాలు అందించినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ప్రజా ఇవి ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు రూ. 2,000 కోట్లు కేటాయించగా, 6,562 ఛార్జర్ల ఏర్పాటుకు రూ.689 కోట్లు ఆమోదించింది. ఇక్కడే తదుపరి ఆలోచన మొదలవ్వాలి. పెట్రోల్ బంకు నుంచి ఛార్జింగ్ కేంద్రానికి వచ్చాం. ఇక ఛార్జింగ్ కేంద్రం నుంచి సూర్యుడి దాకా వెళ్లాలి. ప్రతి ఇవిపై తప్పనిసరిగా సౌర ప్యానెళ్లు అమర్చాలన్నది ఆలోచన కాదు.

# ఓటుకు అగ్నిపరీక్ష



న్యూఢిల్లీ: ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు ఉండే విశ్వాసమే అత్యంత కీలకం. ఓటరు తన ఓటు విలువైనదని, తన పేరు ఓటర్ల జాబితాలో సురక్షితంగా ఉందని, తాను ఎవరికి ఓటు వేసినా ఆ ఓటు నిష్పక్షపాతంగా లెక్కించబడుతుందని నమ్మినప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం బలపడుతుంది. ఈ విశ్వాసానికి ఎన్నికల సంఘం ప్రధాన సంరక్షకుడిగా వ్యవహరిస్తుంది. అయితే ఎన్నికల సంఘం అంతర్గత నిర్ణయాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు వరుసగా అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న నివేదికలు తాజాగా చర్చకు దారితీశాయి. **ఎన్నికల సంఘం పనితీరుపై ప్రశ్నలు** ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పరిశోధనను ఉటంకిస్తూ మన తెలంగాణ సంపాదకీయం తెలిపిన వివరాల ప్రకారం, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో కొన్ని నిర్ణయాలు, ఆదేశాలపై అధికారిక అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు పేర్కొంది. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు-పునరుద్ధరణ, ఫామ్-6 మార్పులు, ఓటర్ల డేటాబేస్ నిర్వహణ, డేటా కేంద్రీకరణ వంటి ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై ఈ అభ్యంతరాలు ఉన్నట్లు సంపాదకీయం పేర్కొంది. కొన్ని నిర్ణయాలు తమకు తెలియకుండానే జరిగాయని కమిషనర్లు పేర్కొన్నట్లు నివేదికలో వచ్చిన అంశాలను కూడా సంపాదకీయం ప్రస్తావించింది. అయితే ఎన్నికల సంఘం దీనిపై భిన్నమైన వివరణ ఇచ్చింది. అంతర్గత చర్చల్లో అభిప్రాయ భేదాలు సహజమేనని, తుది నిర్ణయాలు పూర్తి కమిషన్ ఏకగ్రీవంగానే తీసుకుందని ఎన్నికల సంఘం పేర్కొన్నట్లు సంపాదకీయం తెలిపింది. **సీఈసీ ఒక్కరే కాదు** రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల నిర్వహణపై పర్యవేక్షణ, దిశానిర్దేశం, నియంత్రణ అధికారాలు ఎన్నికల సంఘానికి అప్పగించబడ్డాయి. ప్రస్తుతం ముగ్గురు సభ్యులతో కూడిన కమిషన్ వ్యవస్థ అమల్లో ఉంది. నిర్ణయాలు ఏకగ్రీవంగా తీసుకోవడానికి ప్రయత్నం చేయాల్సి ఉన్నప్పటికీ, విభేదాలు తలెత్తిన సందర్భంలో మెజారిటీ నిర్ణయం అమలవుతుంది. అందువల్ల ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు కీలక పాత్ర ఉన్నప్పటికీ, ఆయన ఒక్కరే ఎన్నికల సంఘం కాదని సంపాదకీయం పేర్కొంది. ఇద్దరు కమిషనర్లు వరుసగా అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న అంశాన్ని వ్యక్తిగత విభేదంగా కాకుండా, రాజ్యాంగ సంస్థలో నిర్ణయాలు ఎంత పారదర్శకంగా జరుగుతున్నాయన్న దృష్టితో చూడాల్సిన అవసరం ఉందని పేర్కొంది. **రాజ్యాంగ నైతికతకు ప్రాధాన్యం** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని కేవలం చట్టాల పుస్తకంగా కాకుండా, రాజ్యాంగ సంస్థలను నిర్వహించే వ్యక్తులు దాని స్ఫూర్తి, పరిమితులు, నైతికతను గౌరవించినప్పుడే అది సమర్థంగా పనిచేస్తుందని భావించినట్లు సంపాదకీయం పేర్కొంది. ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించడం రాజ్యాంగ విరుద్ధం కాదని, అదే సమయంలో ఎన్నికల సంఘం తనపై వచ్చే ప్రశ్నలకు పారదర్శకంగా సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఉందని సంపాదకీయం అభిప్రాయపడింది. ఎందుకంటే ఎన్నికల సంఘంపై ప్రజలకు ఉండే నమ్మకమే ఎన్నికల ఫలితాలకు నైతిక బలాన్ని ఇస్తుంది. **గెలుపు కంటే ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం ముఖ్యం** భారత తొలి సాధారణ ఎన్నికల సందర్భంలో జవహర్‌లాల్ నెహ్రూ చేసిన వ్యాఖ్యలను కూడా సంపాదకీయం ప్రస్తావించింది. ఎన్నికల్లో గెలుపు, ఓటమి కంటే గెలిచిన తీరు, ఓడిన తీరు ముఖ్యమనే భావనను ముందుకు తెచ్చింది. ఒక రాజకీయ పార్టీ ఎన్నికల్లో విజయం సాధించడం మాత్రమే ప్రజాస్వామ్యానికి కొలమానం కాదని, ఆ విజయం నిష్పక్షపాత ఎన్నికల ద్వారా లభించిందనే నమ్మకం ప్రజల్లో ఉండటం కూడా అంతే ముఖ్యమని సంపాదకీయం పేర్కొంది. అదే విధంగా ఓడిపోయిన పార్టీ కూడా ఎన్నికల ప్రక్రియ న్యాయంగా జరిగిందని అంగీకరించగలగడం ప్రజాస్వామ్య బలానికి సూచికగా పేర్కొంది. **ఓటర్ల జాబితాపై ఆందోళనలు** ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడం అవసరమే అయినప్పటికీ, ఈ ప్రక్రియలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా తన ఓటు హక్కును అన్యాయంగా కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ఉందని సంపాదకీయం పేర్కొంది. బీహార్‌లో ప్రారంభమైన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ అనంతరం ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించినట్లు పేర్కొంటూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పరిశోధన ప్రకారం 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ముసాయిదా ఓటర్ల జాబితాల నుంచి 13 కోట్లకు పైగా పేర్లు తొలగించబడ్డాయని సంపాదకీయం తెలిపింది. అయితే ఈ సంఖ్యలు, ప్రక్రియకు సంబంధించిన వివాదాలు రాజకీయ మరియు న్యాయ చర్చల్లో ఉన్న అంశాలని గుర్తించాల్సి ఉంటుంది. పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని, న్యాయపరమైన సందేహాలు ఉన్న లక్షలాది ఓటర్ల అంశాన్ని పరిశీలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని సంపాదకీయం పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో వివిధ రాజకీయ వర్గాల నుంచి ఎన్నికల సంఘంపై పలు డిమాండ్లు వచ్చినట్లు కూడా తెలిపింది. **తెలంగాణలో 75 లక్షల ఫారాల అంశం** ఓటర్ల జాబితా విషయంలో తెలంగాణకు సంబంధించిన అంశాన్ని కూడా సంపాదకీయం ప్రస్తావించింది. తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి వెల్లడించిన సమాచారాన్ని ఉటంకిస్తూ సుమారు 75 లక్షల ఫారాలు సమర్పించని అంశాన్ని పేర్కొంది. అయితే దీన్ని 75 లక్షల ఓట్లు తొలగించబడ్డాయని అర్థం చేసుకోకూడదని స్పష్టం చేసింది. అదే సమయంలో ఇంత పెద్ద సంఖ్యలో ఫారాలు సమర్పించకపోవడం ప్రజాస్వామ్యపరంగా ప్రశ్నలను లేవనెత్తుతోందని పేర్కొంది. సంబంధిత ఓటర్లలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు తుది జాబితాలో ఉందని ఎలా నిర్ధారిస్తారన్నది కీలక ప్రశ్నగా నిలుస్తుందని తెలిపింది. **సుప్రీంకోర్టుకు చేరిన వివాదం** ఎన్నికల సంఘం పనితీరుకు సంబంధించిన వివాదం సుప్రీంకోర్టు దృష్టికి కూడా వెళ్లింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలు చేసిన పిటిషన్‌లో, ఇతర ఇద్దరు కమిషనర్ల సమ్మతి లేకుండా తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్న నిర్ణయాలు, ఫామ్-6 మార్పులు, ఎన్నికల డేటాబేస్ నిర్వహణ వంటి అంశాలపై స్వతంత్ర దర్యాప్తు కోరినట్లు సంపాదకీయం పేర్కొంది. అలాగే కోట్లాది పేర్ల తొలగింపుపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరపాలని పిటిషన్‌లో కోరినట్లు తెలిపింది. ఇవి ప్రస్తుతం ఆరోపణలు, న్యాయపరమైన పరిశీలన దశలో ఉన్న అంశాలు మాత్రమేనని, ఆరోపణలు నిర్ధారితమైనవిగా పరిగణించరాదని కూడా స్పష్టం చేయాల్సి ఉంటుంది. **నియామక విధానంపై చర్చ** ఎన్నికల సంఘం సభ్యుల నియామక విధానంపైనా మరోసారి జాతీయ స్థాయిలో చర్చ అవసరమని సంపాదకీయం పేర్కొంది. 2023లో రూపొందించిన చట్టం ప్రకారం ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల ఎంపికలో ప్రధానమంత్రి, కేంద్ర మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేతతో కూడిన కమిటీకి పాత్ర ఉంది. అంతకుముందు అనూప్ బరన్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీని తాత్కాలిక వ్యవస్థగా సూచించింది. అనంతరం పార్లమెంట్ చట్టపరమైన వ్యవస్థను రూపొందించింది. **ఓటు విలువను కాపాడాల్సిన బాధ్యత** ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమైన పౌర భాగస్వామ్య సాధనం. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఉండటం, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగడం, ఓటరు తన ఓటు నిష్పక్షపాతంగా నమోదు అవుతుందనే విశ్వాసం కలిగి ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థకు అవసరం. ఎన్నికల సంఘం ఏ రాజకీయ పక్షానికీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా కనిపించకుండా, రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థగా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. నియామక ప్రక్రియ, నిర్ణయాల పారదర్శకత, ఓటర్ల జాబితా నిర్వహణ వంటి అంశాలపై మరింత విస్తృతమైన చర్చ, సంస్కరణలు అవసరమా అన్నది పార్లమెంట్, న్యాయవ్యవస్థ, పౌర సమాజం పరిశీలించాల్సిన అంశాలుగా నిలుస్తున్నాయి. ఓటు హక్కుపై ప్రజలకు ఉండే విశ్వాసం ఎన్నికల ఫలితాలపై నమ్మకానికి పునాది. ఎన్నికల ఫలితాలపై విశ్వాసం ప్రజాస్వామ్య ప్రభుత్వానికి నైతిక బలాన్ని ఇస్తుంది. అందుకే ఎవరు గెలిచినా, ఎవరు ఓడినా ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసం దెబ్బతినకుండా చూడటం అత్యంత ముఖ్యమైన అంశం. ఓటరే ప్రజాస్వామ్యానికి కేంద్రబిందువు. ఆయన ఓటు విలువను, హక్కును, విశ్వాసాన్ని కాపాడటం మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థ బాధ్యత.

## డంపింగ్ యార్డు నుంచి విజ్ఞాన నగరిగా..

కోల్‌కతా: ఒకప్పుడు నగరంలోని చెత్తను తీసుకొచ్చి పోసే ప్రాంతం.. చుట్టూ చెత్తకుప్పలు.. దుర్వాసన.. బీడుభూమి.. అక్కడికి వెళ్లాలంటే ప్రజలు ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి. కానీ ఇప్పుడు అదే ప్రదేశం వేలాది మంది విద్యార్థులు, పిల్లలు, శాస్త్రాభిమానులను ఆకర్షించే అద్భుతమైన విజ్ఞాన కేంద్రంగా మారింది. ఇదే కోల్‌కతాలోని సైన్స్ సిటీ సాధించిన అద్భుతమైన మార్పు. దాదాపు ఒక శతాబ్దం పాటు నగర డంపింగ్ యార్డుగా ఉన్న ప్రాంతాన్ని ఆధునిక విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దిన తీరు పర్యావరణ పరిరక్షణతోపాటు శాస్త్రీయ ఆలోచనకు కూడా ఆదర్శంగా నిలుస్తోంది. **చెత్త నుంచి పచ్చదనం.. పచ్చదనం నుంచి విజ్ఞానం** నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రపరిచి పునరుజ్జీవింపజేశారు. ఒకప్పుడు చెత్తతో నిండిపోయిన భూమిని పచ్చదనంతో కూడిన అందమైన ఉద్యానవనంగా మార్చి, దాని మధ్యలో ఆధునిక విజ్ఞాన ప్రపంచాన్ని నిర్మించారు. పాత డంపింగ్ యార్డును విజ్ఞాన కేంద్రంగా మార్చాలన్న ఆలోచన వెనుక ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సరోజ్ ఘోష్ ఆలోచన కీలకంగా నిలిచింది. పర్యావరణ పరిరక్షణతోపాటు ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలన్న ఉద్దేశంతో సైన్స్ సిటీ రూపుదిద్దుకుంది. చెత్త నుంచి పచ్చదనం.. పచ్చదనం నుంచి విజ్ఞానం.. విజ్ఞానం నుంచి జిజ్ఞాసగా ఈ ప్రాంతం పరివర్తన చెందింది. **చూసి..**



**తాకి.. అనుభవించి నేర్చుకునే విజ్ఞానం** సైన్స్ సిటీ ప్రత్యేకత కేవలం భారీ భవనాలు, ప్రదర్శనలకే పరిమితం కాదు. ఇక్కడ విజ్ఞానాన్ని కేవలం పుస్తకాలలో చదివే విధంగా కాకుండా ప్రత్యక్షంగా చూసేలా, తాకేలా, అనుభవించేలా రూపొందించారు. ప్రశ్నించడానికి, పరిశీలించడానికి, విషయాలను స్వయంగా అర్థం చేసుకోవడానికి అనువైన వాతావరణాన్ని కల్పించారు. సైన్స్ ఎక్స్‌ప్లోరేషన్ హాల్ ఇందుకు మంచి ఉదాహరణ. శాస్త్రంలోని సంక్లిష్టమైన అంశాలను సులభంగా అర్థమయ్యేలా ఇంటరాక్టివ్ ప్రదర్శనల రూపంలో అందుబాటులో ఉంచారు. సుమారు 5,400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ విభాగం విద్యార్థులు, పిల్లలతోపాటు పెద్దల్లోనూ శాస్త్రంపై ఆసక్తిని పెంచేలా రూపొందించారు. **తెరపై సినిమా కాదు.. విశ్వంలోకి ప్రయాణం** సైన్స్ సిటీలోని ఫుల్డోమ్ 3డీ డిజిటల్ థియేటర్ సందర్శకులకు ప్రత్యేక అనుభూతిని అందిస్తోంది. ఇక్కడ సినిమా చూస్తున్న భావన కంటే మనమే అంతరిక్షంలోకి వెళ్లిన అనుభూతి కలిగేలా సాంకేతికతను వినియోగించారు. 2026 మార్చిలో ప్రారంభించిన 'వన్ స్టెప్ బియాండ్: ఎ జర్నీ టు మార్స్' ఫుల్డోమ్ 3డీ చిత్రం భూమి నుంచి అంగారక గ్రహం వరకు ప్రేక్షకులను ఒక అద్భుతమైన ప్రయాణానికి తీసుకెళ్తోంది. రాకెట్ ప్రయోగాలు, అంతరిక్షంలో జీవనం, భవిష్యత్ అంతరిక్ష అన్వేషణ, అంగారకుడిపై జీవం కోసం అన్వేషణ వంటి అంశాలను అత్యాధునిక సాంకేతికతతో ప్రదర్శిస్తున్నారు. ఆరు హైఎండ్ డిజిటల్ ప్రొజెక్టర్లతో దాదాపు మూడు కోట్ల పిక్సెల్స్ ప్రభావవంతమైన రిజల్యూషన్, 23 మీటర్ల వ్యాసంతో కూడిన తెరపై 2డీ, 3డీ అనుభవాన్ని అందిస్తున్నారు. పుస్తకాల్లో విశ్వం గురించి చదవడం కాకుండా కళ్లముందే అంతరిక్షాన్ని అనుభవించే అవకాశం ఇక్కడ లభిస్తోంది. **లక్షలాది మందిని ఆకట్టుకున్న స్పేస్ థియేటర్** 1997లో ఏర్పాటైన స్పేస్ థియేటర్ ఇప్పటివరకు సుమారు 77 లక్షల మంది సందర్శకులను ఆకర్షించింది.

## తిరుమల బేడీ ఆంజనేయస్వామి కథ- శ్రీవారి ఎదురుగా హనుమంతుడికి తల్లి అంజనాదేవి ఎందుకు సంకెళ్లు వేసింది?



తిరుమల శ్రీవారి ఆలయానికి ఎదురుగా చేతులు జోడించిన భంగిమలో దర్శనమిచ్చే బేడి ఆంజనేయస్వామి! ఆంజనేయ స్వామికి బేడీలు తగిలించిన అంజనాదేవి. తనను ఆశ్రయించిన భక్తుల కష్టాలు తీర్చే బేడి ఆంజనేయ స్వామి!బేడీ ఆంజనేయస్వామి దేవాలయం ఎక్కడుంది?బేడీ ఆంజనేయస్వామి దేవాలయం తిరుమలలో శ్రీవారి సన్నిధికి తూర్పు మాడ వీధిలో మహద్వారానికి, అఖిలాండానికి ఎదురుగా ఉంటుంది. ఈ ఆలయంలో హనుమ వెంకటేశ్వర స్వామికి ఎదురుగా రెండు చేతులు అంజలి ఘటించి వేంకటేశ్వరస్వామి వారికి నమస్కరిస్తున్న భంగిమలో దర్శనమిస్తాడు. ఇక్కడే శ్రీరాముడు హనుమంతుని కలిసాడని స్థలపురాణం ద్వారా తెలుస్తోంది. తిరుమల యాత్రకు దర్శనానికి వెళ్లిన వారు బేడీ ఆంజనేయ స్వామిని దర్శించకుండా యాత్ర సంపూర్ణం కాదు. ఈ విశిష్టమైన ఆలయ విశేషాలు, స్థల పురాణం గురించి తెలుసు కుందాం.ఆలయ చరిత్రక్రీస్తు శకం 1841 ప్రాంతంలో దేవస్థానం అధికారులైన మహంతు వల్ల పూరీ జగన్నాథం నుంచి వచ్చిన సంప్రదాయమే ఈ బేడీ ఆంజనేయస్వామి అని తెలుస్తోంది. పూరీ నగరంలో కూడా ఇలాంటి బేడీ ఆంజనేయ స్వామి ఆలయం ఉంది. ఆ క్షేత్రంలో ఈ ఆలయాన్ని దరియా మహావీర దేవాలయం అని పిలుస్తారు. అదే తరహాలో తిరుమలలో కూడా బేడీ ఆంజనేయ స్వామి ఆలయం కూడా వెలసి ఉంది. తిరుమలలోని ఆంజనేయస్వామి ఆలయం ముఖ మండపం, గర్భాలయం అని రెండు భాగాలుగా నిర్మించారు. బేడీ ఆంజనేయ స్వామి గర్భాలయంలో సుమారు 6 అడుగుల ఎత్తున్న ఆంజనేయస్వామి విగ్రహం ఉంటుంది. గర్భాలయంపై ఏక కలశ గోపురం కనిపిస్తుంది. గోపురానికి నాలుగు మూలల్లో సింహాలు చెక్కి ఉండడాన్ని చూడవచ్చు. ఆలయంలో భక్తులు ప్రదక్షిణాలు చేయడానికి ప్రదక్షిణ మండపం కూడా ఉంది.స్థల పురాణంబేడీ ఆంజనేయ స్వామి క్షేత్రం వెనక ఉన్న పౌరాణిక కథనం ప్రకారం హనుమంతుడు తన చిన్నతనంలో తన వాహనమైన ఒంటెను వెతకడానికి తిరుమల వదిలి పారిపోతుంటే ఆంజనేయుని తల్లి అంజనాదేవి హనుమ చేతులకు బేడీలు తగిలించిందట. హనుమంతుడు, తన ప్రియమైన తల్లి పట్ల ఉన్న అపారమైన గౌరవంతో, ఆమె తిరిగి వచ్చేవరకు తాను తప్పకుండా అక్కడే ఉంటానని చాలా విధేయతతో తల వూపి వాగ్దానం చేశాడు. ఆ తరువాత, హనుమంతుడిని అక్కడ ఒంటరిగా వదిలి, అంజనా దేవి తిరుమల కొండలను విడిచి హిమాలయాలకు వెళ్ళిపోయింది.బేడీ ఆంజనేయ స్వామి పేరు ఇలా వచ్చింది!ఆ తర్వాత, కొన్ని కారణాల వల్ల, అంజనా దేవ తిరుమల కొండలకు తిరిగి రాలేదు. ఆమె హిమాలయాల్లోని ఆకాశ గంగ సమీపంలో స్థిరపడింది. హనుమ తన తల్లి ఆజ్ఞను శిరసావహిస్తూ నేటికీ తిరుమల కొండలపై, తిరుమల ఆలయంలోని పవిత్ర మహాద్వారం ఎదురుగా ముకుళిత హస్తాలతో హిమాలయాల నుంచి వచ్చే తన తల్లి రాక కోసం ఎదురుచూస్తూ నిలబడి ఉన్నాడని స్థల పురాణం చెబుతుంది. అందుకనే ఈయనను బేడీ ఆంజనేయస్వామి అంటారు. ఇప్పటికి గర్భాలయంలో దర్శనమిచ్చే హనుమ విగ్రహం చేతులకు బేడీలు తగిలించి ఉండటాన్ని గమనించవచ్చు.భక్తుల కష్టాలు తీర్చే పవన సుతుడుబేడీ ఆంజనేయ స్వామి ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ వెలసి ఉన్న హనుమ భరించలేని కష్టాలతో తనను దర్శించడానికి వచ్చిన భక్తుల కష్టాలు తీర్చి వారికి ఉపశమనం కలిగిస్తాడని విశ్వాసం.ఆలయ విశేషాలుతన ప్రియ భక్తుడు తన ఆలయం ముందు ఒంటరిగా నిలబడి ఉండటాన్ని చూసిన శ్రీ వెంకటేశ్వర స్వామి, హనుమాన్ తల్లి తిరిగి వచ్చే వరకు రోజూ అతనికి సకాలంలో అన్నపానాదులు అందించి, జాగ్రత్తగా చూసుకోమని తన ఆలయ అర్చకులను ఆదేశించారట! ఈ కారణంగానే ప్రతిరోజు మూడుపూటలా ఆనందనిలయంలో వేంకటేశ్వర స్వామికి నివేదన జరిగాక, బేడీ ఆంజనేయ స్వామికి నైవేద్యం సమర్పించడం సంప్రదాయం. ఈ నివేదన శ్రీవారి ఆలయం నుంచే వస్తుంది. ప్రతి ఆదివారం ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకం జరుగుతుంది. ప్రతి మాసంలో వచ్చే పునర్వసు నక్షత్రం రోజున సీతారామలక్ష్మణులు ఊరేగుతూ ఇక్కడకు వస్తారు. సీతారామలక్ష్మణులకు ఇచ్చిన శేష హారతిని ఆంజనేయస్వామికి ఇస్తారు. శ్రీరాముని మెడలోని పుష్ప హారాన్ని బేడీ ఆంజనేయ స్వామికి సమర్పిస్తారు. ఇక చైత్ర, వైశాఖ మాసంలో హనుమజ్జయంతి రోజు విశేషంగా పూజలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, శనివారం స్వామివారికి ఆకు పూజలు, సింధూర పూజలు విశేషంగా జరుగుతాయి.మొక్కులు తీర్చుకునే పుణ్య ప్రదేశం

తిరుమల శ్రీవారికి కొబ్బరికాయ మొక్కులు మొక్కుకున్న భక్తులు బేడీ ఆంజనేయ స్వామి సన్నిధిలో ఉన్న అఖిలం వద్దనే కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకుంటారు.తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లినప్పుడు మనం కూడా బేడి ఆంజనేయ స్వామిని దర్శించి తరిద్దాం.జై శ్రీరామ్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

## పెళ్లి, పుట్టిన రోజు వేడుకల్లో 'స్నో స్ప్రే' వాడుతున్నారా? - ఈ విషయాలు తప్పక తెలుసుకోవాల్సిందే!



పుట్టిన రోజు, పండగైనా, పెళ్లి వేడుకైనా, నవరాత్రి ఉత్సవమైనా స్నో స్ప్రే వినియోగం బాగా పెరిగింది. పరిమితి దాటి ఇతరులను ఇబ్బంది పెట్టేలా వాడుతున్నారు. సందడి కోసం సరదాగా మొదలైన ఈ అలవాటు వెనక కొన్ని ప్రమాదాలు కూడా ఉన్నాయి.స్నో స్ప్రే సరదాగా గాల్లోకి చల్లటం వల్ల చూడ్డానికి సరదాగా ఉంటుంది. కానీ, ఈ మధ్య యువత పార్టీల వేళ నేరుగా ముఖంపై కొడుతున్నారు. ఎదుటివారు ఇబ్బంది పడుతున్నా వదలకుండా చల్లుతున్నారు. దీంతో నురగ కళ్లు, ముక్కు, నోటిలోకి వెళుతోంది. ఎదుటి వారి శరీరం, దుస్తులు, తల నిండిపోయేలా కెమికల్స్?తో కూడిన నురగను విచక్షణారహితంగా స్ప్రే చేస్తున్నారు. కేక్ కటింగ్ సమయంలో, వివాహంలో దీన్ని స్ప్రే చేస్తూ రీల్స్, వీడియోలు తీస్తున్నారు.స్నో స్ప్రే తయారీలో ఏరోసోల్, బ్యూటేన్, ప్రొపేన్ వంటి మండే స్వభావం గల రసాయనాలు ఉపయోగిస్తారు. వెలుగుతున్న కొవ్వొత్తులు, దీపాలు, బాణసంచా దగ్గర దీన్ని కొట్టినప్పుడు క్షణాల్లో మంటలు అంటుకుంటాయి.స్ప్రేలో ఉండే రసాయనాలు కంటికి తగిలితే విపరీతమైన మంట, ఎర్రబడటం, కంటి రెటీనా దెబ్బతినటం వంటి ఇబ్బందులు ఎదురవుతాయి. తీవ్రత ఎక్కువైతే కంటిచూపునకే ప్రమాదం కలుగుతుంది.

నురగలోని రసాయనాల ఘాటు వాసన, చిన్న చిన్న రేణువులు ఊపిరితిత్తుల్లోకి వెళితే అస్తమా, అలర్జీ ఉన్నవారికి శ్వాస తీసుకోవటంలో సమస్య విపరీతమైన దగ్గు వస్తుంది. చిన్నారులు ఉన్న చోట ఇది మరింత ప్రమాదకరం.

చర్మంపై నురగ నేరుగా పడటం వల్ల అనేక అలర్జీలు, దురద, దద్దుర్లు, చర్మం ఎర్రబడటం వంటి సమస్యలు వస్తాయి. సున్నితమైన చర్మం గల పిల్లలకు బొబ్బలు వచ్చే అవకాశం ఉంది. ఇందులోని కెమికల్స్ పర్యావరణానికి హాని కలిగించడమే కాకుండా ఇళ్లల్లో, ఫంక్షన్ హాళ్లలో గోడలు, ఫర్నిచర్ పాడవడానికి కారణమవుతాయి.వృద్ధాప్యంలో తగ్గుతున్న శారీరక బలం! – "ప్రొటీన్ లోపమే" అసలు కారణమా?కళ్లలో స్ప్రే నేరుగా పడినప్పుడ వెంటనే శుభ్రం చేయాలి. లేదా రెటీనా దెబ్బతింటుంది. మూసి ఉన్న గదుల్లో దీన్ని స్ప్రే చేస్తే ఆ వాసన పీల్చటం వల్ల తలనొప్పి, మైకం, వికారం, వాంతులు వస్తాయి. గుండె వేగం కూడా మారుతుంది. ఎక్కువ సమయం కడగకుండా నురగ చర్మంపై ఉంటే అనేక చర్మ వ్యాధులు వస్తాయి. వేడుకల్లో స్ప్రేలు దూరంగా ఉంచాలి. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సంబరాలు చేసుకోవాలి. – ఎం. శ్రీనివాసరావు, జనరల్ ఫిజీషియన్ప్రత్యామ్నాయాలు బోలెడు :స్నో స్ప్రేలకు బదులుగా సురక్షితమైన పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలు చాలా ఉన్నాయి. రసాయనాలు, మంటలు అంటుకునే ప్రమాదం లేని రంగురంగుల కాగితం ముక్కలు గాల్లోకి ఎగిరేలా చేసే ప్రెజర్ పాపర్లు చాలా సురక్షితం. పైగా వేడుకకు రంగుల శోభను తీసుకొస్తాయి.గులాబీ రేకులు, చామంతి, మల్లెపూలు వంటి సహజమైన పూల రేకులను చల్లటం వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావు. చూడడానికి సంప్రదాయబద్ధంగా ఉంటుంది.పిల్లల పుట్టిన రోజు వేడుకలను, ఇతర వేడుకలకు సోప్ బబుల్స్ మిషన్లు, గన్?లు వాడవచ్చు. వాటి ద్వారా వచ్చే బుడగలు చూడడానికి చాలా బాగుంటాయి. ఫొటోల్లో కూడా అందంగా కనిపిస్తాయి.

చీకటి పడిన తర్వాత లేదా తక్కువ లైటింగ్?లో చేసే వేడుకలను ఎల్?ఈడీ స్టిక్స్, గ్లోస్టిక్స్ ఉపయోగించవచ్చు. వీటి వల్ల ఎలాంటి పొగా

## 'ముడతలు, నల్లటి వలయాల'తో ఇబ్బంది పడుతున్నారా? - ఈ నేచురల్ టిప్స్ట్రై చేయండి!



: ఈ రోజుల్లో ఒత్తిడి, కాలుష్యం కారణంగా చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడం ఒక పెద్ద సవాలుగా మారింది. అయితే, ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ వాడడమే కాకుండా, మన దైనందిన జీవితంలో కొన్ని చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా చర్మాన్ని సహజంగా మెరిపించుకోవచ్చు. రోజ్? వాటర్, తేనె, బాదం నూనె చర్మ సంరక్షణకు తోడ్పడతాయి. రోజ్? వాటర్ చర్మానికి తాజాదనాన్ని, ఉపశమనాన్ని ఇస్తుంది. అలాగే, తేనె, బాదం నూనె చర్మంలోని తేమను నిలిపి ఉంచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. చర్మ సంరక్షణలో ఎలా సహాయపడతాయి : తేనె సహజమైన హ్యూమెక్టెంట్‌గా పనిచేస్తుంది. ఇది చర్మంలో తేమను నిలిపి ఉంచడానికి, చర్మం మరింత మృదువుగా కనిపించడానికి సహా యపడుతు ంది. బాదం నూనె ఎమోలియంట్‌గా పనిచేస్తుంది. పొడిబారడాన్ని తగ్గిస్తుంది. అలాగే రోజ్ వాటర్ చర్మానికి చల్లదనాన్ని ఇస్తుంది. ఈ ప్రయోజనాలు చర్మం మొత్తం రూపాన్ని తాత్కాలికంగా మెరుగుపం చవచ్చు.ఎలా ఉపయోగించాలి : రోజ్?వాటర్, బాదం, తేనె పదార్థాలను కొద్ది పరిమాణంలో తీసుకుని బాగా మిక్స్ చేసి, శుభ్రమైన చర్మంపై పల్చటి పొరలా అప్లై చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసేటప్పుడు కళ్లలోకి వెళ్లకుండా జాగ్రత్త పడాలి. కాసేపు అలాగే ఉంచిన తర్వాత, చల్లటి నీటితో మెల్లగా కడిగేసుకోవాలి. ముఖ్యంగా, దీనిని అప్లై చేసేటప్పుడు లేదా తొలగించేట ప్పుడు కళ్ల కింద ఉండే సున్నితమైన చర్మాన్ని ఎప్పుడూ గట్టిగా రుద్దకూడదు.బరువు తగ్గినప్పుడు శరీరంలోని కొవ్వు ఏమవ ుతుంది? – తెలిస్తే ఆశ్చర్యపోతారు!ఎల్లప్పుడూ ప్యాచ్ టెస్ట్ చేసుకోండి : ఈ మిశ్రమాన్ని ముఖంపై ఉపయోగించే ముందు, చేతి లోపలి భాగంలో లేదా చెవి వెనుక భాగంలో ప్యాచ్? టెస్ట్ చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. దురద, మంట, ఎరుపు లేదా వాపు వంటి సమస్యలు ఏవైనా వస్తున్నాయేమో కాసేపు గమనించాలం టున్నారు. ఒకవేళ చర్మంపై ఎలాంటి మంట లేదా అసౌకర్యం కలిగినా, ముఖ్యంగా సెన్సిటివ్ చర్మం ఉన్నా లేదా అలర్జీలు వచ్చే అవకాశం ఉన్నా వీటికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.నల్లటి వలయాలు, ముడతలను తొలగిస్తుందా? : కళ్ల కింద నల్లటి వలయాలు, ముడతలను బాదం, తేనె, రోజ్? వాటర్? మిశ్రమం శాశ్వతంగా నయం చేయగలదని చెప్పడానికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు. ఈ మిశ్రమం చర్మానికి కేవలం తాత్కాలికంగా తేమను మాత్రమే అందిస్తుందంటున్నారు నిపుణులు. నల్లటి వలయాల వెనుక జన్యుపరమైన లోపాలు, అలర్జీలు, వయసు పైబడటం, నిద్రలేమి వంటి అనేక అంతర్గత కారణాలు ఉంటాయి. కాబట్టి, కేవలం పైపూతలతోనే ఈ సమస్య పూర్తిగా పరిష్కారం కాదంటున్నారు నిపుణులు.ఆరోగ్యకరమైన చర్మం కోసం ప్రశాంతంగా నిద్రపోవడం, శరీరానికి తగినంత నీరు, సమతుల్య ఆహారం, ప్రతిరోజూ సన్ ?స్క్రీన్ రాసుకోవడం లాంటివి చేయా లంటున్నారు నిపుణులు. చర్మాన్ని ఎక్కువగా తాకడం లేదా గట్టిగా రుద్దడం లాంటివి చేయవద్దని చెబుతున్నారు. కళ్ల కింద నల్లటి వలయాలు, ముడతలు, మొటిమలు లేదా చర్మంపై నల్లటి మచ్చలు తగ్గకుండా ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించడం

## ధవళేశ్వరంలోని శ్రీ జనార్ధన స్వామి క్షేత్రం విశేషాలు- ఒక్కసారి దర్శిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం!



: గోదావరి తీరాన వెలసిన పవిత్ర వైష్ణవ క్షేత్రం శ్రీ జనార్ధన స్వామి దేవాలయం. ధవళగిరి కొండపై శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువైన జనార్ధనుడు. ఇది కేవలం ఒక దేవాలయం కాదు! పురాణం, చరిత్ర, ప్రకృతి, ఆధ్యాత్మికత కలిసిన మహిమాన్విత క్షేత్రం.

శ్రీ జనార్ధన స్వామి దేవాలయం

రాజమహేంద్రవరం సమీపంలోని ధవళేశ్వరం చరిత్రాత్మకంగా కాదు ఆధ్యాత్మికంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఒకవైపు మహాగోదావరి పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తుంటే, మరోవైపు ధవళగిరి కొండపై ఒక గుహలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి భక్తులకు దర్శనమిస్తూ ఉంటారు.ఆలయ చరిత్రచాళు క్యుల కాలం నాటి పురాతన క్షేత్రంగా శ్రీ జనార్ధన స్వామి ఆలయం ఖ్యాతి చెందింది. శ్రీ జనార్ధన స్వామి ఆలయానికి ఎంతో ప్రాచీన చరిత్ర ఉంది. చాళుక్యుల కాలం నాటి శాసనాల ఆధారంగా 11వ శతాబ్దం నాటికే ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందినట్లు తెలుస్తోంది. ధవళగిరి అనే కొండపై ఆలయం వెలసినందువల్ల ఈ ప్రాంతానికి ధవళేశ్వరం అనే పేరు వచ్చిందని చెబుతారు. గోదావరి నది, ధవళేశ్వరం బ్యారేజ్, పచ్చని ప్రకృతి మధ్య కొండపై నుంచి కనిపించే సుందర దృశ్యం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది.జనార్ధన స్వామి ఆలయం వెనుక పౌరాణిక గాథజనార్ధనుని కోసమే గోదావరి పుట్టిందా? అని అనిపించేలా ప్రచారంలో ఉన్న ఈ క్షేత్రానికి సంబంధించిన ఒక అద్భుతమైన పురాణ గాథ గురించి తెలుసుకుందాం.నారద మహర్షి పూజించిన జనార్ధనుడునారద మహర్షి ఇక్కడ జనార్ధన స్వామిని ఆరాధించేవాడని, ప్రతిరోజూ కాశీ నుంచి గంగా జలాన్ని తీసుకొచ్చి స్వామివారికి అభిషేకం చేసేవాడని చెబుతారు. అయితే కలియుగంలో సాధారణ మానవులకు అది సాధ్యం కాదని భావించి, మహర్షి గౌతముని ద్వారా గోదావరి నదిని భూమి పైకి తీసుకు వచ్చాడని క్షేత్ర పురాణం చెబుతుంది. అందుకే ఈ గుహను నారద గుహగా కూడా పిలుస్తారు. స్వామి సేవకై ఆవిర్భవించిన గోదావరి అందుకే శ్రీ జనార్ధన స్వామి సేవ కోసం గోదావరి ఇక్కడికి వచ్చిందని భక్తుల విశ్వాసం. మహిమాన్వితమైన ఈ ఆలయ విశేషాలు చూద్దాం.ఆలయ విశేషాలుగర్భాలయంలో శ్రీ జనార్ధన స్వామి సుందర మనోహరంగా కొలువై భక్తులను అనుగ్రహిస్తున్నాడు. ఇక ఈ ప్రాంగణంలో వెలసి ఉన్న ఇతర క్షేత్రాలు ఏమిటో చూద్దాం.సంతాన ప్రాప్తి కలిగించే సంతాన గోపాల స్వామి క్షేత్రంధవళగిరి కొండపైనే ఒక చిన్న గుహలో సంతాన గోపాల స్వామి కొలువై ఉన్నారు. సంతానం లేని దంపతులు భక్తిశ్రద్ధలతో సంతాన గోపాల స్వామిని ప్రార్థిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం.రామ పాద క్షేత్రం

ఈ క్షేత్రానికి శ్రీరామచంద్రుడితోనూ సంబంధం ఉందని పురాణగాథ చెబుతుంది. అందుకే రాముడి పాదముద్రలు ఉన్న రామపాద క్షేత్రంగా ఈ క్షేత్రం విరాజిల్లుతోంది. రావణ సంహారం అనంతరం బ్రహ్మహత్యా పాతక నివారణ కోసం రాముడు ఈ క్షేత్రానికి వచ్చాడని, తన వెంట వచ్చిన హనుమంతుడిని క్షేత్రపాలకుడిగా ఉండమని ఆదేశించాడని చెబుతారు. అప్పుడు హనుమంతుడు "స్వామీ! మీరు లేని చోట నేను ఎలా ఉండగలను?" అని ప్రార్థించాడట. అప్పుడు శ్రీరాముడు తన పాదముద్రలను అక్కడ వదిలి వెళ్లాడని పురాణగాథ. అందుకే ఈ ప్రాంతాన్ని "రామపాద క్షేత్రం" అని కూడా పిలుస్తారు. ఈ క్షేత్రంలో దర్శించాల్సిన ఇతర దేవాలయాలు కూడా ఎన్నో ఉన్నాయి.శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయంఇక్కడ వెలసి ఉన్న పురాతన శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయం స్వయంభూ శివాలయంగా ప్రసిద్ధి. అగస్త్య మహర్షితో ఈ క్షేత్రానికి సంబంధం ఉందని స్థలపురాణం చెబుతుంది.అంకాలమ్మ -- ముత్యాలమ్మ దేవాలయం

అలాగే గ్రామ దేవతగా ప్రసిద్ధి చెందిన అంకాలమ్మ, ముత్యాలమ్మ దేవాలయాన్ని కూడా ఇక్కడ దర్శించుకోవచ్చు.

సీతారామాంజనేయ దేవాలయాలు

ఈ క్షేత్రంలో వెలసిన శ్రీరామ, సీతాదేవి, ఆంజనేయ స్వామి ఆలయాలు కూడా దర్శనీయ స్థలాలు.క్షేత్ర పాలకునిగా హనుమ

ప్రధాన ఆలయానికి రక్షకుడిగా వెలసిన ఆంజనేయ స్వామిని భక్తులు క్షేత్రపాలకుడిగా కొలుస్తారు.ఉత్సవాలు -- ప్రత్యేక పూజలు

శ్రీ జనార్ధన స్వామి దేవాలయంలో వైఖానస ఆగమ సంప్రదాయం ప్రకారం స్వామివారికి నిత్య పూజా కార్యక్రమాలు జరుగుతాయి. ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ ఏకాదశి నుంచి మాఘ పౌర్ణమి వరకు శ్రీ జనార్ధన స్వామి వారి కల్యాణోత్సవాలు వైభవంగా జరుగుతాయి. భీష్మ ఏకాదశి సందర్భంగా నిర్వహించే రథోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఇక కార్తిక మాసం, ధనుర్మాసంలో ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహిస్తారు. ఈ క్షేత్రంలో ఉత్సవ విగ్రహాలతో జరిగే గ్రామోత్సవం కూడా భక్తులను విశేషంగా ఆకర్షిస్తుంది.

ఎలా చేరుకోవాలి?రాజమహేంద్రవరం నుంచి ధవళేశ్వరంకు ప్రతి 5 నిమిషాలకు బస్సులు, ఆటోలు అందుబాటులో ఉంటాయి. ధవళేశ్వ రం జగన్నాథుని దర్శనం మోక్షకారకమని భక్తుల విశ్వాసం. ఇన్ని విశేషాలు కలిగిన ఈ పవిత్ర క్షేత్రాన్ని జీవితంలో ఒక్కసారైనా దర్శించి శ్రీ జనార్ధన స్వామి వారి కృపకు పాత్రులవుదాం.ఓం నమో నారాయణాయ! జై శ్రీరామ్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత

## వృద్ధాశ్రమ నిర్వాహకులు మరియు పర్యవేక్షకుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమం - ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి శ్రీమతి జు. శ్రీదేవి



- అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్
- వృద్ధాశ్రమ నిర్వాహకులు మరియు పర్యవేక్షకుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమం

**హైదరాబాద్, సెప్టెంబర్ 29, 2026:** హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమాల నిర్వాహకులు మరియు పర్యవేక్షకుల కోసం ఒక న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. వృద్ధుల హక్కులు, సంక్షేమ చట్టాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు ఆశ్రమ నిర్వహణ అంశాలపై ఇందులో ప్రధానంగా చర్చించారు. హైదరాబాద్‌లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో, హైదరాబాద్ వృద్ధాశ్రమాల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ రాజేందర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (సెషన్స్ డివిజన్, నాంపల్లి, హైదరాబాద్) కార్యదర్శి శ్రీమతి జు. శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి శ్రీదేవి మాట్లాడుతూ, వృద్ధులకు గౌరవప్రదమైన జీవనం, భద్రత, వైద్య సదుపాయాలు, పౌష్టికాహారం, వసతి మరియు అవసరమైన న్యాయ సహాయం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నొక్కి చెప్పారు. వృద్ధుల పట్ల నిర్లక్ష్యం, వేధింపులు లేదా వారి హక్కుల ఉల్లంఘన జరిగిన సందర్భాల్లో అందుబాటులో ఉన్న న్యాయపరమైన పరిష్కారాలు మరియు ఉచిత న్యాయ సేవల గురించి సమాచారం అందించబడింది. వృద్ధాశ్రమాలలో వృద్ధుల హక్కుల పరిరక్షణ, భద్రత, పరిశుభ్రత, వైద్య సదుపాయాలు, రికార్డుల నిర్వహణ, ఫిర్యాదుల పరిష్కారం మరియు ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై అవగాహన కల్పించారు. వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన చట్టాలు, ప్రభుత్వ పథకాలు మరియు మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేయడంపై, అలాగే ఆశ్రమ సిబ్బంది మరియు పర్యవేక్షకులు వృద్ధుల పట్ల గౌరవంతో మరియు మానవీయ దృక్పథంతో వ్యవహరించాల్సిన ఆవశ్యకతపై ప్రత్యేక దృష్టి సారించారు. అవసరమైనప్పుడు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలియజేశారు. వృద్ధులకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని మరియు వారికి తగిన సహాయం అందేలా చూడాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ రాజేందర్, వృద్ధాశ్రమ నిర్వాహకులు మరియు పర్యవేక్షకులు, ఐ=ూ కమిటీ సభ్యులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భీమిసింగిలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

- షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులు, కార్మికులు హర్షం
- ప్రతిపక్ష పార్టీ అపోహలను నమ్మకండి
- రైతులు షేర్ హోల్డర్స్ తో త్వరలో సమావేశం
- అభినందన సభలో పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ



**గజపతినగరం, సెప్టెంబర్ 29 :** నియోజకవర్గంలోని జామీ మండలం భీమసింగి షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులకు, కార్మికులకు 9 కోట్ల 12 లక్షల రూపాయలు నిధుల మంజూరుకు జీవో జారీ చేయడంతో రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికిపాలాభిషేకం నిర్వహించారు. షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులు కార్మికులు ఆహ్వానం మేరకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం శ్రీ విజయ రామ గజపతి సహకార చక్కెర కర్మాగారం (భీమసింగి షుగర్ ఫ్యాక్టరీ) వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, కార్మికులు థాంక్యూ సీఎం సార్ థాంక్యూ కొండపల్లి సార్ అంటూ ప్లకార్డులతో హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లోనే షుగర్ ఫ్యాక్టరీ మూసివేసి రైతులను, కార్మికులను, ఉద్యోగులను రోడ్డున పడవేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్థానిక శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి, మంత్రిగా నేను అసెంబ్లీలో భీమసింగి షుగర్ ఫ్యాక్టరీ గురించి మాట్లాడి న్యాయం చేయాలని కోరగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు కార్మికులు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను గమనించి జీతాలు, విఆర్ఎస్ బకాయిలకు నిధులు మంజూరుకు జీవో విడుదల చేయటం జరిగిందన్నారు. దశలవారీగా ఫ్యాక్టరీ కి సంబంధించిన సమస్యలను పరిష్కరించడం కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే వైసీపీ పార్టీ బురద జల్లుతుందన్నారు. ప్రస్తుతం వచ్చిన జీవో కారణంగా 300 కుటుంబాలకు పైగా న్యాయం జరగడంతో పాటు ఆర్థికంగా నిలదొక్కుకుంటారన్నారు. బకాయిలు చెల్లిస్తున్న కూటమి ప్రభుత్వంపై అబాండాలు వేస్తూ, అపోహలు సృష్టిస్తున్న వైసీపీ నాయకుల మాటలను నమ్మవద్దని, త్వరలోనే రైతులు, షేర్ హోల్డర్స్‌తో సమావేశాలు నిర్వహించి తదనగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి ఉద్ఘాటించారు. ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ మూతపడిన ఫ్యాక్టరీల జీతభత్యాల కోసం ఏళ్ల తరబడి చూడాల్సి వస్తుందని, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతోనే ఇంత వేగవంతంగా ఉద్యోగులకు, కార్మికులకు వేతనాల జీవో రావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల వారి ఆకాంక్షలను నెరవేర్చటమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఫ్యాక్టరీ సమస్యలను పెడచెవిన పెట్టిందన్నారు. రాష్ట్రంలో ఆర్థికపరమైన ఇబ్బందులు చాలా ఉన్నప్పటికీ చక్కెర కర్మాగార ఉద్యోగులకు న్యాయం చేయాలనే సంకల్పంతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే లలిత కుమారి కృషితోనే నిధులు మంజూరు కోసం జీవో రావడం జరిగిందన్నారు. ఉద్యోగుల కార్మికులు కుటుంబాలకు కూటమి ప్రభుత్వం చేసిన మేలు మరవకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పివివి గోపాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవలు గర్భిణీలు, బాలింతలు సద్వినియోగించుకోవాలి



**కామవరపుకోట :** అంగన్వాడీల్లో అందించే సేవలు గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో బ్యూలా తెలిపారు. మండల కేంద్రంలోని కొండగూడెం 3 అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు తీసుకునే ఆహారంతో పాటు జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు కారే సాల్మాన్ రాజు అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ మౌనిక, భారతి సూపర్వైజర్ ఎం విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## లంచం ఇచ్చినా కనెక్షన్ ఇవ్వలే



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 29:** 'కరెంట్ కనెక్షన్ ఇవ్వండి సారూ.. పది నెలలుగా విద్యుత్తు కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నా' సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రైతు చిలువేరు మహేశ్ వేడుకుంటున్నాడు. ఆయనతో పాటు ఇద్దరు రైతులు కరెంట్ కలెక్షన్ కోసం నాలుగు డీడీలతోపాటు చెల్లించారు.

# విధి నిర్వహణలో పేరు పొందాలి

- శాంతి భద్రతలతో పాటు సమాజ సేవ
- కూటమి ప్రభుత్వం 6 వేల పోస్టులు భర్తీ
- కుటుంబ సభ్యుల సమక్షంలో ఉద్విగ్న క్షణాలు
- శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుల్ లకు అభినందనలు
- పాసింగ్ పెరేడ్ లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్




**విజయనగరం, సెప్టెంబర్ 29 :** శిక్షణ పూర్తి చేసుకుని కానిస్టేబుల్ బాధ్యతల స్వీకరిస్తున్న కానిస్టేబుల్స్ అందరూ పోలీస్ విధి నిర్వహణలో పేరు పొందాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో శిక్షణ పూర్తిచేసుకున్న 198 పోలీసు కానిస్టేబుళ్ల పాసింగు ఔట్ పరేడ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విశిష్ట అతిథిగా హాజరు అయ్యి, శిక్షణ పూర్తిచేసుకున్న పోలీసులు నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. శిక్షణకాలంలో విధినిర్వహణ, క్రమశిక్షణ, క్రీడలు, ఇండోర్– అవుట్ డోర్ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ క్యాడెట్లకు మెమొంటో పురస్కారాలను, శిక్షణ పూర్తిచేసుకున్న కానిస్టేబుళ్లకు జ్ఞాపికలను మంత్రి అందజేశారు. 9 నెలల పాటు శిక్షణ తీసుకున్న కానిస్టేబుల్స్ తమ కుటుంబ సభ్యులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఎంతో ఉద్విగ్నంగా క్రమశిక్షణతో కూడిన గౌరవ వందనం, పరేడ్ ప్రదర్శనలు, మార్చ్ ఫాస్ట్‌లు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలు పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతతో ప్రజలకు సేవలు అందించేందుకు నూతన పోలీసు కానిస్టేబుళ్లు ఎల్లప్పుడూ అంకిత భావంతో పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. పోలీసుశాఖలో ఈ రోజు ఒకగొప్ప పండుగరోజని, నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు వారు బీటెక్లు, యంఏ, పిహెచ్డీలు ఇలా ఎన్నో ఉన్నత చదువులు చదివి పోలీసు శాఖను ఎన్నుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. కఠినమైన శిక్షణను 9 నెలలు పాటు విజయవంతంగా పూర్తిచేసుకుని ప్రజాసేవకు సిద్ధమైన నూతన కానిస్టేబుళ్లకు అభినందనలు తెలిపారు. పోలీసు ఉద్యోగం అనేది కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, ప్రజలు ప్రాణ, మాన, ఆస్తి రక్షణ బాధ్యత వహించే అత్యున్నతమైన బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం పోలీసు పోస్టులు భర్తీ చేస్తూ, సంక్షేమానికి, పోలీసు వ్యవస్థ బలోపేతానికి పూర్తిసహాయ, సహకారాలు అందిస్తుందని అన్నారు. సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షణలో పోలీసులు పాత్ర అత్యంత కీలకమైందని స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికతను, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వర్తించి ప్రజలు నమ్మకాన్ని చూరగొనాలని మంత్రి కొండపల్లి పిలుపునిచ్చారు. 4 వేల రూపాయల స్టైఫండ్ ను 12 వేల రూపాయలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు దక్కుతుందన్నారు. అలాగే ఈ ఏడాది 6 వేల పోలీసు పోస్టులను భర్తీ చేసిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకుని కానిస్టేబుల్స్ అందరూ ఉద్యోగ విధులలో రాణించాలని, శాంతి భద్రతలను పరిరక్షించడానికి కృషి చేయాలని సూచించారు. వృత్తి ధర్మంలో కష్టాలను, అనేక సవాళ్లను ఎదుర్కొని పోలీసు గౌరవాన్ని పేరును కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతి, ఎమ్మెల్సీలు కావలి గ్రీష్మ, గాదె శ్రీనివాస నాయుడు, ఇందుకూరి రఘురాజు, ఏ ఆర్ ఎస్పి సౌమ్యలత వివిధ జిల్లాల ఎస్పీలు పోలీసు ఉన్నతాధికారులు, నూతన కానిస్టేబుల్స్ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యమే లక్ష్యం అక్టోబర్ 2న విజయవాడ అమరావతిలో 'స్వచ్ఛతాన్' మారథాన్

- 10 వేల మందితో భారీ పరుగుకు సన్నాహాలు
- స్వచ్ఛతాన్ మారథాన్‌తో పరిశుభ్రతపై ప్రజల్లో మరింత అవగాహన
- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్



**విజయవాడ: సెప్టెంబర్ 29,2026 :** అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహించే స్వచ్ఛ దివస్ సందర్భంగా విజయవాడ--అమరావతి ప్రాంతంలో "స్వచ్ఛతాన్" మారథాన్ నిర్వహిస్తున్నట్లు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ తెలిపారు. విజయవాడ ప్రైవేట్ హోటల్ లో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో మంగళవారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ "స్వచ్ఛతాన్" మారథాన్ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ అభియాన్ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా పరిశుభ్రత, పారిశుధ్యంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లో 2025 జనవరి నుంచి "స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర" ఉద్యమాన్ని విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర ఉద్యమాన్ని ప్రజల్లో మరింతగా ప్రోత్సహించేందుకు గత ఏడాది ప్రారంభించిన "స్వచ్ఛతాన్" రన్ తొలి ఎడిషన్ విజయవంతమైందని, దేశవ్యాప్తంగా సుమారు 6 వేల నుంచి 7 వేల మంది రన్నర్లు పాల్గొన్నారని తెలిపారు. ఈ ఏడాది నిర్వహిస్తున్న రెండో ఎడిషన్‌కు హెచ్డిఎఫ్సి బ్యాంక్ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోందన్నారు. పరిశుభ్రత, పారిశుధ్యం, ఆరోగ్యం అనే ప్రధాన ఇతివృత్తాలతో నిర్వహిస్తున్న "స్వచ్ఛతాన్" మారథాన్‌కు ఈ ఏడాది సుమారు 10 వేల మంది పాల్గొంటారని అంచనా వేస్తున్నట్లు కొమ్మారెడ్డి పట్టాభి రామ్ తెలిపారు. 5కె, 10కె, 21కె (హాఫ్ మారథాన్) విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని, విజేతలకు మొత్తం రూ.10 లక్షల నగదు బహుమతులు అందించనున్నట్లు చెప్పారు. అక్టోబర్ 2న ఉదయం 5 గంటలకు విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి స్వచ్ఛతాన్ మారథాన్ ప్రారంభమవుతుంది. మంత్రి నారా లోకేష్ మారథాన్‌ను ఫ్లాగ్ ఆఫ్ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేష్, పొంగూరు నారాయణ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో పాటు సినీ, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొననున్నారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం ? పోలీస్ కంట్రోల్ రూమ్ ? వినాయకుడి గుడి ? సీతమ్మ వారి పాదాలు ? కృష్ణా బ్యారేజ్ ? స్టీల్ బ్రిడ్జి ? అమరావతి రాజధాని ప్రాంతంలోని మంతెన సత్యనారాయణ రాజు ఆశ్రమం వరకు కొనసాగి, తిరిగి విజయవాడకు చేరుకుంటుందని తెలిపారు. మారథాన్‌కు విజయవాడ పోలీస్ కమిషనరేట్, మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పూర్తి బందోబస్తు, రూట్ క్లియరెన్స్ ఏర్పాట్లు చేస్తున్నారు. 10కె, 21కె విభాగాల్లో పాల్గొనే రన్నర్లకు సాంకేతికంగా సమయాన్ని నమోదు చేసే టైమింగ్ బిబ్స్‌ను అమ్మా కల్యాణమండపం వద్ద అందించనున్నట్లు తెలిపారు. మార్గమధ్యంలో రన్నర్లను ప్రోత్సహించేందుకు డ్రమ్మర్లు, కళాబృందాల ప్రదర్శనలు, జుంబా మరియు ఇతర వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి అమరావతి రన్నర్స్ ఆర్గనైజింగ్ పార్ట్‌నర్‌గా, హెచ్డిఎఫ్సి బ్యాంక్ టైటిల్ స్పాన్సర్‌గా, మెడ్సిటీ మెడికల్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ తప్పనిసరి కాగా, రిజిస్ట్రేషన్ చేసుకోని వారు కూడా 5కె రన్‌లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గాంధీ జయంతి, స్వచ్ఛ దివస్ సందర్భంగా నిర్వహిస్తున్న ఈ మారథాన్ స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో భాగంగా పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించబడిందని కొమ్మారెడ్డి పట్టాభి రామ్ తెలిపారు. రాబోయే దసరా ఉత్సవాలకు విజయవాడ నగరం సిద్ధమవుతున్న నేపథ్యంలో "స్వచ్ఛతాన్" మారథాన్ దసరా ఉత్సవాలకు కర్టెన్ రైజర్‌గా నిలవనుందని ఆయన పేర్కొన్నారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అమరావతి రన్నర్స్ ప్రతినిధి రావి రమేష్, హెచ్‌డిఎఫ్‌సి ఏరియా హెడ్ అఫ్ ఆపరేషన్ ప్రతినిధి పవన్, మెడ్‌స్టార్ హాస్పిటల్స్ ప్రతినిధి ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ముందే దళితులపై దాడి.. బాధితులనే స్టేషన్‌కు తరలింపు

**మునిపల్లి, సెప్టెంబరు 28 :** రోడ్డు కరాబ్ అవుతుంది.. ఊరి బయట నుంచి వెళ్లండి అని భారీ వాహనాలను అడ్డుకున్నందుకు దళితులపై కొందరు దాడి చేశారు. పోలీసుల సమక్షంలోనే దళితులను దుర్భాషలాడుతూ కొట్టారు. ఈ ఘటనలో దళిత ఉప సర్పంచ్ భర్త, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రేమ్‌తోపాటు పలువురికి గాయాలయ్యాయి. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మల్లారెడ్డిపేట గ్రామ శివారు నుంచి మండలంలోని మల్లిఖార్జునపల్లి గ్రామం వరకు వ్యవసాయ పొలాల్లో నుంచి నూతనంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులకు అవసరమైన ఇసుక, కంకర, మొరం, సిమెంట్ వివిధ పరికరాలను తరలిస్తున్న భారీ వాహనాల్లో తరలిస్తున్నారు. అధిక లోడ్‌తో భారీ వాహనాలు గ్రామంలో నుంచి వెళ్తుండటంతో రోడ్డు దెబ్బతింటున్నదని.. గ్రామం బయట నుంచి వెళ్లాలని స్థానికులు వాహనాలను అడ్డుకున్నారు.

ఈ క్రమంలో వట్పల్లి మండలం నుంచి కొంతమంది మల్లారెడ్డిపేట గ్రామానికి తరలి వచ్చి వాహనాలు అడ్డుకున్న దళితులతో గొడవకు దిగారు. వెళ్తే.. సిమెంట్ వివిధ పరికరాలను తరలిస్తున్న భారీ వాహనాల్లో తరలిస్తున్నారు.



అధిక లోడ్‌తో భారీ వాహనాలు గ్రామంలో సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మల్లారెడ్డిపేట గ్రామ శివారు నుంచి మండలంలోని మల్లిఖార్జునపల్లి గ్రామం వరకు వ్యవసాయ పోలీసుల ముందే దుర్భాషలాడు తూ వారిపై దాడి చేశారు.

ఇలా వారు దౌర్జన్యంగా కొడుతున్నప్పటికీ పోలీసులు సినిమా చూస్తూ ఉండిపోవడం ఇప్పుడు విమర్శలకు దారి తీసింది.

# భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ కారుకు ప్రమాదం కంటైనర్‌ను బలంగా ఢీకొన్న కారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ ధార వేణుగోపాల్‌కు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి సమీపంలోని కామినేని ఆస్పత్రి వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి కంటైనర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో అదనపు కలెక్టర్ సురక్షితంగా బయటపడ్డారు.

హైదరాబాద్ నుంచి కొత్తగూడెం వైపు అదనపు కలెక్టర్ వాహనం వెళ్తుండగా.. కామినేని ఫ్లైఓవర్‌పై ముందుగా వెళ్తున్న కంటైనర్ లారీ ఒక్కసారిగా కుడివైపునకు రావడంతో కారు అదుపుతప్పి వెనుక నుంచి లారీని ఢీకొట్టింది. ఢీకొన్న ధాటికి కారు ముందు భాగం దెబ్బతింది. ప్రమాద సమయంలో కారు ముందు సీటులో కూర్చున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సీటు బెల్టు ధరించి ఉండటంతో ఎలాంటి గాయాలు కాలేదు. అదుపుతప్పి వెనుక నుంచి లారీని ఢీకొట్టింది. ఢీకొన్న ధాటికి కారు



ముందు భాగం దెబ్బతింది. ఈ ఘటనలో అదనపు కలెక్టర్ సురక్షితంగా బయటపడ్డారు. ఆయన సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న నార్కట్‌పల్లి ఎస్సై కృష్ణమూర్తి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్‌ను కొత్తగూడెం వైపు పంపించారు. అదుపుతప్పి కంటైనర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో అదనపు కలెక్టర్ సురక్షితంగా బయటపడ్డారు.

నుంచి కొత్తగూ డెం వైపు అదనపు కలెక్టర్ వాహనం వెళ్తుండగా.. కామినేని ఫ్లైఓవర్‌పై ముందుగా వెళ్తున్న కంటైనర్ లారీ ఒక్కసారిగా కుడివైపునకు రావడంతో కారు అదుపుతప్పి వెనుక నుంచి రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

# ఈ నెల 30న పండగలా పేదలకు పట్టాభిషేకం..

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

- సాకారం కానున్న 24 వేలకు పైగా పేద కుటుంబాల దశాబ్దాల కల
- కార్యక్రమాన్ని ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి
- కార్యక్రమం విజయవంతానికి పకడ్బందీ ఏర్పాట్లు



**విజయవాడ, సెప్టెంబర్ 29, 2026 :** పేద కుటుంబాల దశాబ్దాల కలను సాకారం చేస్తూ అర్హులైన వారికి శాశ్వత చిరునామా, పూర్తి హక్కులతో చట్టబద్ధత కల్పించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30న పేదలకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించనుందని.. ఈ కార్యక్రమం విజయవంతానికి అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.
మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఇలక్కియతో కలిసి కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పేదల పట్టాభిషేకం కార్యక్రమంపై సమన్వయ శాఖల అధికారులు, గ్యాలరీల ఇన్‌ఛార్జులు తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ అజిత్ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో గౌరవ ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. వివిధ రకాల ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకొని ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న వారి ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. ఇందుకు క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు గత రెండేళ్లుగా ఎంతో కృషిచేశారన్నారు. ఎన్‌టీఆర్ పట్టాలతో పాటు వివిధ అసైనీ పట్టాలు కలిగినవారు, అభ్యతరం లేని పోరంబోకు భూముల్లో వారసుల ఆక్రమణ/నివాసాలు, పీవోటీ ఉల్లంఘనలు ఇలా వివిధ కేటగిరీలకు సంబంధించి జిల్లాలో తొలిదశలో క్రమబద్ధీకరణకు 24 వేల మందికి పైగా లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. వీరికి ఆస్తిపై పూర్తి హక్కులు కల్పించేలా ప్రభుత్వం పత్రాలు అందించనుందని.. దీంతో దశాబ్దాలుగా తాము ఉంటున్న ఇళ్లపై ఉన్న అనిశ్చితి తొలగనుందని.. 616.56 ఎకరాల (దాదాపు 29,84,145 చదరపు గజాలు)కు పైగా భూమికి సంబంధించి ప్రైవేటు ఆస్తికి సమానంగా అన్ని హక్కులు కల్పించే పత్రాలు చేతికందనున్నాయన్నారు. వీటి ఎస్ఆర్ విలువ దాదాపు రూ. 9,800 కోట్లు కాగా మార్కెట్ విలువ రూ. 23 వేల కోట్లకు పైగా ఉంటుంది.అనంతరం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అధికారులతో కలిసి మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. దాదాపు 100 ప్రత్యేక కౌంటర్ల ద్వారా లబ్ధిదారులకు హక్కు పత్రాలు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. వీరికి ప్రత్యేక ఇన్‌ఛార్జులను నియమించగా.. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా కార్యక్రమం జరిగేలా దిశానిర్దేశం చేశారు. లబ్ధిదారులకు రవాణా సౌకర్యం, వేదిక వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాల ఏర్పాటు, సీటింగ్ అరేంజ్‌మెంట్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ తదితరాలకు సంబంధించి సూచనలిచ్చారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మద్దూరులో బుల్డోజర్లు

- మద్దూరులో పేదల ఇళ్ల కూల్చివేత60 కుటుంబాలు నిరాశ్రయులు20 ఇళ్లు, షాపులు కూల్చివేతనోటీసులు ఇవ్వలేదని బాధితుల ఆరోపణహరీశ్‌రావు తీవ్ర విమర్శలు

**పరిహారం, పునరావాసం కోసం డిమాండ్**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని మద్దూరులో రోడ్డు విస్తరణ పేరుతో చేపట్టిన కూల్చివేతలు రాజకీయ దుమారానికి దారితీశాయి. మద్దూరు నుంచి చింతల్‌దిన్నె వరకు రహదారి విస్తరణలో భాగంగా పేదల ఇళ్లు, దుకాణాలను తొలగించారని స్థానికులు, ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. సుమారు 60 కుటుంబాలు ఇళ్లను కోల్పోయాయని, మరో 20 కుటుంబాలు ఇళ్లతో పాటు వ్యాపార దుకాణాలను కోల్పోయాయని వారి వాదన. అయితే కూల్చివేతలకు ముందు నోటీసులు ఇచ్చారా? పరిహారం, పునరావాసంపై ఏ చర్యలు తీసుకున్నారు? అన్న అంశాలపై అధికారుల నుంచి స్పష్టమైన వివరాలు వెలువడాల్సి ఉంది. కూల్చివేతల సమయంలో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయడం, వాటిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్న ఆరోపణలు పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చాయి. ఏళ్లుగా నివాసం ఉంటున్న తమ ఇళ్లను ఒక్కసారిగా తొలగిస్తే తాము ఎక్కడికి వెళ్లాలని బాధితులు ప్రశ్నిస్తున్నారు. తమ సామగ్రిని తరలించేందుకు కనీస సమయం కూడా ఇవ్వలేదని కొందరు ఆరోపిస్తున్నారు. రహదారి విస్తరణ అవసరమే అయినా.. దాని కోసం ఇళ్లు, జీవనాధారాలు కోల్పోతున్న కుటుంబాలకు ముందస్తు సమాచారం, చట్టబద్ధమైన ప్రక్రియ, పరిహారం, పునరావాసం వంటి అంశాలు సమాంతరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. కొడంగల్ బిడ్డను అంటూ కొడంగల్ ప్రజల ఇళ్లనే కూల్చేస్తారా? అంటూ సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారన్న ఆరోపణలపై సమాధానం చెప్పాలని, బాధితులకు న్యాయమైన పరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. భూసేకరణ చట్టం--2013ను ప్రస్తావిస్తూ బాధితుల హక్కులను కాపాడాలని కోరారు. అయితే ఈ చట్టంలోని పరిహారం, పునరావాస నిబంధనలు ఏ మేరకు వర్తిస్తాయన్నది భూసేకరణకు అనుసరించిన చట్టపరమైన విధానం, భూముల స్వభావం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది మొత్తంగా మద్దూరు కూల్చివేతలు అభివృద్ధి పనులు..
బాధితుల హక్కుల మధ్య సమతుల్యతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. రోడ్డు విస్తరణకు ప్రభుత్వం చేపట్టిన ప్రక్రియ ఏమిటి? ప్రభావిత కుటుంబాలకు ఎలాంటి నోటీసులు ఇచ్చారు? పరిహారం లేదా ప్రత్యామ్నాయ నివాసంపై ఏ నిర్ణయం తీసుకున్నారు? అన్న విషయాలను ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం ఉంది.
అభివృద్ధి పనులు ముందుకు సాగడం ఎంత ముఖ్యమో.. ఆ పనుల వల్ల నష్టపోతున్న సామాన్యులకు న్యాయం జరగడం కూడా అంతే ముఖ్యం. మద్దూరు ఘటనలో అధికారిక వివరణ, చట్టబద్ధ ప్రక్రియ, బాధితుల సమస్యలకు పరిష్కారమే ఇప్పుడు కీలకం

# పల్లెకు కొత్త బాట

- పల్లె పండుగ 3.0 ప్రారంభం

**పవన్ హామీ, చంద్రబాబు భరోసా**
**రూ.11,085 కోట్లతో గ్రామీణాభివృద్ధి**
**6 వేల కి.మీ. సీసీ.. 9,500 కి.మీ. బీటీ రోడ్లు**
**గోగులపల్లికి పవన్ రోడ్డు హామీ**
**పల్లెల్లో కనిపించనున్న అభివృద్ధి పనులు**



ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ మౌలిక వసతులపై కూటమి ప్రభుత్వం మరోసారి ఫోకస్ పెట్టింది. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురం వేదికగా పల్లె పండుగ 3.0కు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 11,085 కోట్లతో చేపట్టనున్న పనుల్లో రహదారులు, డ్రైనేజీలు, పశువుల షెడ్లు, ఉద్యాన పంటలు, గ్రామ పంచాయతీ భవనాలు, బస్ షెల్టర్లు వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విడతలో 6 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్లు నిర్మించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. గ్రామీణాభివృద్ధికి కేంద్రం సహకారం కీలకంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రాభివృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొంటూ.. పల్లె పండుగ 3.0 కోసం రూ. 11,085 కోట్ల కేటాయింపును ప్రస్తావించారు. ప్రతి గ్రామంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులపై దృష్టి పెట్టామని తెలిపారు. ఉదయగిరి ప్రాంతాన్ని పండ్లతోటల హబ్‌గా అభివృద్ధి చేస్తామని చెప్పారు. దీంతో.. ఈసారి పల్లె పండుగను కేవలం రోడ్ల నిర్మాణానికి పరిమితం చేయకుండా వ్యవసాయం, పాడి పరిశ్రమ, ఉద్యాన రంగాలతో అనుసంధానించే ప్రయత్నం కనిపిస్తోంది. మరోవైపు పల్లె పండుగ ద్వారా గ్రామాల రూపురేఖలు మార్చడమే లక్ష్యమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గత రెండేళ్లలో పల్లె పండుగ, జల్‌జీవన్ మిషన్ తదితర కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పలు పనులు చేపట్టామని తెలిపారు. రోడ్లు, మినీ గోకులాలు, ఫామ్‌పాండ్లు, తాగునీటి వసతులతో పాటు మారుమూల తండాలకు కూడా రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. 161 గ్రామీణ నియోజకవర్గాల్లో డొంక రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. గ్రామీణాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, కేంద్రం సహకారంతో ఈ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని పవన్ అన్నారు.ఇదే సందర్భంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు తగిన నిధులు అందలేదంటూ పవన్ విమర్శలు చేశారు. 2019-24 మధ్య 880 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 304 మినీ గోకులాలు మాత్రమే నిర్మించారని, తమ ప్రభుత్వం రెండేళ్లలోనే దీనికంటే అనేక రెట్లు ఎక్కువగా పనులు చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. 300 ఎక్కడ? 30 వేలు ఎక్కడ? అంటూ గత, ప్రస్తుత ప్రభుత్వాల పనితీరును పోల్చారు. అయితే ఈ గణాంకాలు రాజకీయ వేదికపై చేసిన ప్రభుత్వ వాదనలుగా ఉండటంతో.. పూర్తి శాఖాపరమైన వివరాలు, ఖర్చులు, పనుల స్థితిగతులు ప్రజల ముందుంచితే పోలిక మరింత స్పష్టంగా ఉంటుంది.
ఇక గోగులపల్లి ప్రజలకు పవన్ ఇచ్చిన రోడ్డు హామీ కూడా ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచింది.
ఉప్పు సత్యాగ్రహంతో చారిత్రక ప్రాధాన్యం పొందిన గోగులపల్లి ప్రాంతంలో ఉప్పు ఉత్పత్తుల రవాణాకు రహదారి సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని పవన్ ప్రకటించారు. గ్రామీణాభివృద్ధి అంటే పెద్ద ప్రాజెక్టులు మాత్రమే కాకుండా.. ఒక గ్రామానికి అవసరమైన కనీస రహదారి, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు అందించడమే అసలు కొలమానం అన్న విషయాన్ని ఈ హామీ గుర్తుచేస్తోంది.
మొత్తంగా చూస్తే.. పల్లె పండుగ 3.0 ద్వారా భారీగా నిధులు కేటాయించడం ఒక అంశం అయితే, ఆ నిధులతో పనులు ఎంత వేగంగా పూర్తవుతాయి? గ్రామస్థాయిలో వాటి నాణ్యత ఎలా ఉంటుంది? మారుమూల ప్రాంతాలకు ప్రకటించిన రోడ్లు, తాగునీటి పథకాలు నిజంగా ప్రజల జీవన ప్రమాణాలను ఎంతవరకు మారుస్తాయి? అన్నదే అసలు పరీక్ష. పవన్ కల్యాణ్ శాఖాపరమైన పనుల పురోగతిని ముందుకు తెస్తుండగా, చంద్రబాబు ప్రభుత్వ అభివృద్ధి నమూనాను ప్రజల ముందు ఉంచుతున్నారు. ఇప్పుడు ఈ ప్రకటనలు కాగితాలపై కాకుండా పల్లెల్లో కనిపించే శాశ్వత మార్పుగా మారితేనే పల్లె పండుగ 3.0 లక్ష్యం నెరవేరినట్లవుతుంది.

# ఏఎంహెచ్ అంటే ఏమిటి సంతానం పొందేందుకు ఇది ఎంత వరకు కీలకం.



ఏఎంహెచ్ అంటే యాంటీ ముల్లేరియన్ హార్మోన్. మహిళల్లో అండాశయాల్లో మిగిలి ఉన్న అండాల సంఖ్యను అంచనా వేయడానికి దీనిని ఒక సూచికగా ఉపయోగిస్తారు. అయితే ఏఎంహెచ్ స్థాయి తక్కువగా ఉందని తెలినంత మాత్రాన గర్భం దాల్చలేరని అర్థం కాదు. ముఖ్యంగా నెలసరి క్రమం తప్పకుండా వస్తున్న మహిళల్లో సహజంగా గర్భం దాల్చే అవకాశం ఉంటుంది. ఏఎంహెచ్ ప్రధానంగా అండాల సంఖ్య గురించి సమాచారం ఇస్తుంది కానీ వాటి నాణ్యతను నేరుగా తెలియజేయదు. అందుకే తక్కువ ఏఎంహెచ్ ఫలితాన్ని చూసి వెంటనే సంతానలేమి సమస్యగా భావించకూడదు. సాధారణంగా 1.0 ఎంజీ/ఎంఎల్ కంటే తక్కువ ఏఎంహెచ్ ను తక్కువ స్థాయిగా పరిగణిస్తారు. అయితే ప్రయోగశాలలను బట్టి ఈ పరిమితుల్లో స్వల్ప తేడాలు ఉండే అవకాశం ఉంటుందిఅండాశయ నిల్వ అంటే..అండాశయ నిల్వకు, గర్భం దాల్చే సామర్థ్యానికి మధ్య ఉన్న తేడాను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అండాశయ నిల్వ అంటే అండాశయాల్లో మిగిలి ఉన్న అండాల సంఖ్య. గర్భం దాల్చే సామర్థ్యం మాత్రం అండాల నాణ్యతతో పాటు పురుషుడి వీర్యకణాల ఆరోగ్యం, ఫాలోపియన్ ట్యూబ్‌ల పనితీరు, గర్భాశయ ఆరోగ్యం, అండోత్సర్గం, సరైన సమయంలో కలయిక వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. తక్కువ ఏఎంహెచ్ ఉన్నప్పటికీ అండోత్సర్గం సాధారణంగా జరుగుతుంటే గర్భం దాల్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా 21 నుంచి 35 రోజుల మధ్య క్రమం తప్పకుండా నెలసరి వస్తుంటే అండోత్సర్గం జరుగుతున్నట్లు సూచిస్తుంది. కాబట్టి ఏఎంహెచ్ ఒక్కటినే ఆధారంగా చేసుకుని సంతానోత్పత్తి సామర్థ్యాన్ని నిర్ణయించకూడదు.వయస్సు కూడా ముఖ్యమే..
సంతానోత్పత్తి విషయంలో వయస్సు కూడా చాలా ముఖ్యమైన అంశం. వయసు పెరిగే కొద్దీ అండాల నాణ్యతలో మార్పులు రావడంతో పాటు జన్యుపరమైన అసాధారణతల అవకాశాలు పెరుగుతాయి. అందువల్ల అండాల సంఖ్య కంటే వాటి నాణ్యత కూడా గర్భధారణలో కీలక పాత్ర పోషిస్తుంది. చిన్న వయసులో ఏఎంహెచ్ తక్కువగా ఉన్న మహిళల్లో అండాల సంఖ్య తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ మిగిలి ఉన్న అండాల్లో ఆరోగ్యకరమైన అండాలు ఉండే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఎక్కువ వయసులో ఏఎంహెచ్ సాధారణంగా ఉన్నప్పటికీ అండాల నాణ్యతలో వయసు కారణంగా మార్పులు వస్తాయి. అందుకే వైద్యులు సాధారణంగా ఏఎంహెచ్ ఫలితాన్ని మహిళ వయసు, నెలసరి క్రమం, అండోత్సర్గం వంటి ఇతర అంశాలతో కలిపి పరిశీలిస్తారు. తక్కువ ఏఎంహెచ్ ఉంటే..ఏఎంహెచ్ స్థాయి తక్కువగా ఉండడానికి వయసు పెరగడం, వ్యక్తుల మధ్య సహజమైన తేడాలు, గతంలో అండాశయాలకు జరిగిన శస్త్రచికిత్స, కొన్ని వైద్య చికిత్సలు, జన్యుపరమైన కారణాలు వంటి అంశాలు కారణం అవుతాయి. కొన్నిసార్లు స్పష్టమైన కారణం కూడా కనిపించదు. కాబట్టి తక్కువ ఏఎంహెచ్ ఫలితం వచ్చినప్పుడు భయపడాల్సిన అవసరం లేదని, దానిని సంతానోత్పత్తికి సంబంధించిన మొత్తం పరిస్థితిలో ఒక భాగంగా మాత్రమే చూడాలని వైద్యులు తెలియజేస్తున్నారు. క్రమం తప్పకుండా నెలసరి వస్తూ అండోత్సర్గం జరుగుతున్న మహిళలు తక్కువ ఏఎంహెచ్ ఉన్నప్పటికీ సహజంగా గర్భం దాల్చే వీలు ఉంటుంది. కొంతమందికి ఎలాంటి వైద్య జోక్యం అవసరం లేకుండానే గర్భధారణ జరుగుతుంది, మరికొందరికి అవసరాన్ని బట్టి సంతానోత్పత్తి చికిత్సలు ఉపయోగపడతాయి. అందువల్ల ఏఎంహెచ్ ఫలితాన్ని ఒక్కటే ఆధారంగా చేసుకుని నిర్ణయం తీసుకోకుండా, నిపుణుల సలహాతో తదుపరి చర్యలను నిర్ణయించుకోవడం ముఖ్యం.

# భూములు రైతులకే ఇవ్వాలి



**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములను కాంగ్రెస్ సర్కార్ రైతులకు తిరిగి ఇవ్వకుండా, ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఫార్మాసిటీ భూములను బాధిత రైతులకు పూర్తిగా వాపస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక మాట తప్పిందని విమర్శించారు. రైతులు తమ భూములను తిరిగి ఇవ్వాలని పోరాటాలు చేస్తుంటే, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా అవే భూములను ఎకరానికి రూ.4 కోట్ల చొప్పున విక్రయించేందుకు సిద్ధపడిందని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని రియల్ ఎస్టేట్ డీలర్ చేతిలో పెట్టారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తంచేశారు.విద్యుత్తు ఉత్పత్తికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తుగ్లక్ నిర్ణయాలు తీసుకుంటున్నదని కేటీఆర్ మండిపడ్డారు. టన్నుకు కేవలం రూ.3,800కే లభించే సింగరేణి బొగ్గును పకనపెట్టి, ఇతర దేశాల నుంచి టన్నుకు రూ.9,000 చెల్లించి దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు.దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు నిల్వలు కలిగి ఉండి, పొరుగు రాష్ట్రాలైన ఏపీ, తమిళనాడు, మహారాష్ట్రకు బొగ్గు సరఫరా చేసే సింగరేణి సంస్థను విస్మరించడం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయని ప్రశ్నించారు.కేసీఆర్ పాలనలో సింగరేణి బొగ్గుతో టీఎస్ జెన్‌కో ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నిరంతరాయంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్తు అందించామని గుర్తుచేశారు.

# వల్లంపల్లిలో తాగునీటికి తండ్లాట.. ఖాళీ బిందెలతో గ్రామస్తుల నిరసన




**ఊట్కూర్, సెప్టెంబరు 28 :** తాగునీటి కోసం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం వల్లంపల్లి గ్రామస్తులు ఖాళీ బిందెలతో నిరసనకు దిగారు. కొద్దిరోజులుగా గ్రామంలో నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, యువకులు, చిన్నారులు సోమవారం తెల్లవారుజామున గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. గ్రామంలో రెండేళ్ల క్రితం కొత్తగా ఓవర్‌హెడ్ ట్యాంకును నిర్మించినప్పటికీ ఇప్పటి వరకు వినియోగంలోకి తీసుకురాలేదని గ్రామస్తులు తెలిపారు. దీంతో ట్యాంకు నిరుపయోగంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఒకటో వార్డులోని పాత ట్యాంకు నుంచే నీటి సరఫరా కొనసాగుతున్నందున మిగతా ఏడు వార్డులకు తాగునీటి సమస్య ఏర్పడిందని పేర్కొన్నారు.సరఫరా సక్రమంగా లేకపోవడంతో మహిళలు, బోర్లు ఉన్నా..తెలిపారు. దీంతో ట్యాంకు నిరుపయోగంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఒకటో వార్డులోని పాత ట్యాంకు నుంచే నీటి సరఫరా కొనసాగుతున్నందున మిగతా ఏడు వార్డులకు తాగునీటి సమస్య ఏర్పడిందని పేర్కొన్నారు.మహిళలు, వృద్ధులు, యువకులు, చిన్నారులు సోమవారం తెల్లవారు జామున గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు.
కరెంటు కష్టాలు తాగునీటి అవసరాల కోసం బోరుబావులపై ఆధారపడాల్సి వస్తోందని గ్రామస్తులు తెలిపారు. అయితే తరచూ విద్యుత్ కోతలు ఉండటంతో బోర్ల నుంచి నీటిని తోడుకోవడం కూడా ఇబ్బందిగా మారిందన్నారు. ఒకవైపు వినియోగంలోకి రాని నీటి ట్యాంకు.. మరోవైపు విద్యుత్ కోతలతో తాగునీటి కోసం నిత్యం ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

# కోహ్లిని స్వేచ్ఛగా ఆడనిస్తే ఒంటిచేత్తో గెలిపిస్తాడు




**• భారత క్రికెట్ జట్టు కెప్టెన్ శుభమన్ గిల్ ప్రశంసల వర్షం**

భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లిపై భారత క్రికెట్ జట్టు కెప్టెన్ శుభమన్ గిల్ ప్రశంసల వర్షం కురిపించాడు. తిరువనంతపురం వేదికగా పర్యాటక వెస్టిండీస్ జట్టుతో ఆదివారం జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో భారత్ ఎనిమిది వికెట్ల తేడాతా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ గిల్, స్టార్ ఆటగాడు కోహ్లి శతకాలతో రెచ్చిపోయారు. ఫలితంగా ప్రత్యర్థి నిర్దేశించిన 295 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా 41.4 ఓవర్లలోనే చేరుకుంది. మ్యాచ్ అనంతరం కెప్టెన్ గిల్ స్పందిస్తూ, మ్యాచ్ అనంతరం కెప్టెన్ శుభ్మన్ గిల్ మాట్లాడుతూ, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన విరాట్ కోహ్లిపై ప్రశంసల వర్షం కురిపించాడు. 'విరాట్ భాయ్‌ను తన ఆటను ఆస్వాదించనివ్వాలి. అతడిని ఎలాంటి ఒత్తిడికి గురిచేయాల్సిన అవసరం లేదు. తనదైన రోజున ఎలాంటి మ్యాచ్‌నైనా ఒంటిచేత్తో గెలిపించగల సత్తా అతడికి ఉంది. ప్రస్తుతం కోహ్లి అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు' అని గిల్ అన్నాడు. ఇదే మ్యాచ్‌లో కోహ్లి 15,000 వన్డే పరుగుల మైలురాయిని అందుకోవడం విశేషం. తన సెంచరీ సంతోషాన్నిచ్చినా, మ్యాచ్‌ను ముగించలేకపోయాననే స్వల్ప అసంతృప్తి ఉందని గిల్ వ్యాఖ్యానించాడు. కాగా, ఈ మ్యాచ్‌లో కోహ్లి 88 బంతుల్లో 139 పరుగులు చేయగా, గిల్ 110 రన్స్ చేశారు. దీంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యాన్ని దక్కించుకుంది.

# ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ రికార్డ్ బ్రేక్..




**• 5 రోజుల్లో 3మెడల్స్ గెలిచిన గుల్వీర్**

ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్స్ పతకాల పంట పండిస్తున్నారు. మూడు పతకాలు సాధించిన రెండవ భారతీయ అథ్లెట్‌గా గుల్వీర్ సింగ్ నిలిచారు. గతంలో ఈ చారిత్రాత్మక రికార్డు దిగ్గజ భారతీయ అథ్లెట్ పి.టి. ఉష పేరిట ఉండేది. పి.టి. ఉష 1986 సియోల్ ఆసియా క్రీడల్లో నాలుగు స్వర్ణ పతకాలు, ఒక రజత పతకాన్ని గెలుచుకున్నారు. 1986 ఆసియా క్రీడల తర్వాత మొదటిసారిగా ఒక భారతీయ క్రీడాకారుడు పతకాల హ్యాట్రిక్ సాధించాడు. ఆసియా క్రీడలలో గుల్వీర్ ప్రయాణం ఒక సినిమా కథను తలపించేలా సాగింది. అతను కేవలం ఐదు రోజుల్లోనే నాలుగు పరుగుల పోటీలలో పాల్గొన్నాడు. 1,500 మీటర్ల నుండి 10,000 మీటర్ల వరకు జరిగిన వివిధ ఈవెంట్లలో అతను ట్రాక్‌పైకి దిగి, ప్రతిసారీ పతకం సాధించాడు. గుల్వీర్ సాధించిన చారిత్రాత్మక హ్యాట్రిక్ పురుషుల 10,000 మీటర్ల పరుగు పందెంతో మొదలైంది. అతను ఈ పందెన్ని 28:29.38 నిమిషాల్లో పూర్తి చేసి రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఆ తర్వాత 1,500 మీటర్ల పరుగులో 3:36.72 సమయంతో తన వ్యక్తిగత అత్యుత్తమ రికార్డును నమోదు చేసి మరో రజత పతకాన్ని సాధించాడు. వరుసగా మూడు రేసుల వల్ల కలిగిన ఒత్తిడి, అలసట ఉన్నప్పటికీ, గుల్వీర్ ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. పురుషుల 5000 మీటర్ల ఫైనల్‌లో 13:32.75 సమయంతో మూడవ స్థానంలో నిలిచి, అతను కాంస్య పతకాన్ని సాధించాడు. జపాన్‌లో ఐదు రోజుల్లో మూడు పతకాలు సాధించడం ద్వారా గుల్వీర్ భారత త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా రెపరెపలాడించాడు. ఈ ఘనతతో భారత అథ్లెటిక్స్ చరిత్రలో అతని పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆసియా క్రీడల తర్వాత ఇప్పుడు ఒలింపిక్స్‌లోనూ అటువంటి ప్రదర్శనే చేసి భారత్ కోసం పతకం సాధించాలని గుల్వీర్ ఆశిస్తున్నాడు. ఆసియా ఒలింపిక్స్‌లో గుల్వీర్ సింగ్ రికార్డు బ్రేక్ చేయడమే కాకుండా వరుసగా నాలుగు పతకాలు సాధించడం పట్ల కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా అభినందిస్తూ పోస్ట్ పెట్టారు. నీలాంటి వాళ్లు దేశఖ్యాతిని పెంచిన ఛాంపియన్స్ అంటూ కితాబిచ్చారు.

# రీఎంట్రీ ఇవ్వనున్న సిరాజ్

**- టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధం**

**-వెస్టిండీస్‌తో రెండో వన్డేకు భారత తుది జట్టు ప్రకటన**




వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. గువహతి వేదికగా బుధవారం జరగనున్న రెండో వన్డేలో పర్యాటక విండీస్‌తో ఆతిథ్య భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. విరాట్ కోహ్లి, శుభ్‌మన్ గిల్‌ల విధ్వంసకర శతకాలతో తొలి మ్యాచ్‌లో గెలిచిన భారత్.. మూడు వన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డేలోనూ విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలనుకుంటోంది. తద్వారా ఆఖరి వన్డేలో బెంచ్ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని భావిస్తోంది. మరోవైపు తొలి వన్డేలో చేసిన తప్పిదాలను సరిచేసుకొని రెండో మ్యాచ్‌లో విజయం సాధించాలనే పట్టుదలతో వెస్టిండీస్ ఉంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తొలి వన్డేకు దూరంగా ఉన్న మహమ్మద్ సిరాజ్.. ఈ మ్యాచ్ ఆడే అవకాశం ఉంది. సిరాజ్ కోసం ప్రసిధ్ కృష్ణకు విశ్రాంతి ఇవ్వవచ్చు. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఓపెనర్లుగా ఆడనుండగా.. విరాట్ కోహ్లి ఫస్ట్ డౌన్‌లో ఆడనున్నాడు. రుతురాజ్ గైక్వాడ్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. తొలి వన్డేలో ఈ నలుగురికే బ్యాటింగ్ చేసే అవకాశం రాగా.. కోహ్లి, గిల్ శతకాలతో చెలరేగారు. 32 పరుగులతో రోహిత్ పర్వాలేదనిపించినా.. అతను భారీ ఇన్నింగ్స్ బాకీ ఉన్నాడు. రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్, నమన్ ధీర్, నితీష్ కుమార్ రెడ్డి తర్వాతి స్థానాల్లో బౌలింగ్ చేయనున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనున్నాడు. తొలి వన్డేలో కుల్దీప్ యాదవ్ 4 వికెట్లతో సత్తా చాటాడు. గువాహటి భారత్‌కు కలిసొచ్చిన మైదానం. ఇక్కడ ఆడిన రెండు వన్డేల్లోనూ టీమిండియా గెలిచింది. కోహ్లి ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ సెంచరీలు చేయగా, రోహిత్ శర్మ కూడా ఓ సెంచరీ, ఓ అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. ఈ వేదికపై జరిగిన నాలుగు వన్డే ఇన్నింగ్స్‌ల్లోనూ 300కు పైగా పరుగులు నమోదయ్యాయి. దీంతో మరోసారి బ్యాటర్లదే ఆధిపత్యంగా సాగే అవకాశం కనిపిస్తోంది. బౌలింగ్ విభాగంలో మార్పులు ఉంటాయా అన్నది ఆసక్తికరంగా మారింది. తొలి వన్డేలో మహ్మద్ సిరాజ్, అకిబ్ నబీ బెంచ్‌కే పరిమితమయ్యారు. ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇవ్వడంతో పాటు యశస్వి జైస్వాల్‌ను కూడా ఆడించే ఆలోచన ఉండొచ్చని తెలుస్తోంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం, జియోహాట్‌స్టార్‌లో లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది. తొలి వన్డేలో కోహ్లి 88 బంతుల్లో అజేయంగా 139 పరుగులు చేశాడు. గిల్ 108 బంతుల్లో 110 పరుగులతో మెరిశాడు. వెస్టిండీస్ తరఫున జాన్ క్యాంప్‌బెల్ 60 బంతుల్లో 62, జస్టిన్ గ్రీవ్స్ 108 బంతుల్లో 101 పరుగులు చేశారు. ఒక దశలో విండీస్ 19 ఓవర్లకు వికెట్ నష్టపోకుండా 135 పరుగులు చేసింది. ఆ తర్వాత కుల్దీప్ యాదవ్ (4/40) అద్భుత బౌలింగ్ తో కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు. వెస్టిండీస్‌తో రెండో వన్డేకు భారత తుది జట్టు(అంచనా)రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్, నమన్ ధీర్, నితీష్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, గుర్నూర్ బ్రార్, ప్రసిధ్ కృష్ణ. వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు :శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రుతురాజ్ గైక్వాడ్, కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, మహమ్మద్ సిరాజ్, అకిబ్ నబీ, యశస్వి జైస్వాల్, నమన్ ధీర్.

# కోహ్లీ కెప్టెన్సీకి నేను వీరాభిమానిని..




**- ఆ వార్తలను చూసి నవ్వుకుంటాం:మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడి**

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లిపై మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లి ఏ మాత్రం మారలేదని, అతనితో బ్యాటింగ్ చేయడం చాలా సరదాగా ఉంటుందని చెప్పుకొచ్చాడు. తమ మధ్య విభేదాలు ఉన్నాయంటూ వచ్చే వార్తలను చూసి ఇద్దరం నవ్వుకుంటామని తెలిపాడు. విరాట్ కోహ్లి టెస్ట్ కెప్టెన్సీకి తాను వీరాభిమానిని అని చెప్పాడు. వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌ను విరాట్ కోహ్లి సెంచరీతో మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. తొలి వన్డేలో విధ్వంసకర శతకంతో చెలరేగిన కోహ్లి.. భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. తాజాగా జియో హాట్‌స్టార్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కోహ్లి గురించి రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. జట్టును గెలిపించాలనే తపన అతనిలో ఏ మాత్రం తగ్గలేదన్నాడు. 'విరాట్ కోహ్లి భారత జట్టు కోసం ఏం చేశాడనేది అందరికీ తెలుసు. దాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. ప్రతీ రోజు మైదానంలోకి రావడం, బాగా ప్రాక్టీస్ చేయడం, పరుగులు సాధించి భారత్‌ను గెలిపించడం... కోహ్లి దినచర్య. ఈ విషయంలో ఏది మారలేదు. తను కెప్టెన్‌గా ఉన్నప్పుడైనా.. నేను సారథిగా ఉన్నా కోహ్లి మారలేదు. ఇక ముందు కూడా మారడు. టెస్ట్ కెప్టెన్‌గా విరాట్ కోహ్లి భారత జట్టును నడిపించిన తీరు అద్భుతం. అతని టెస్ట్ కెప్టెన్సీకి నేను వీరాభిమానిని. ఇప్పటికీ మా ఇద్దరి మధ్య ఆటను ఎలా మెరుగుపర్చుకోవాలో అనే చర్చ జరుగుతూనే ఉంటుంది. మా ఇద్దరి మధ్య ఏదో గొడవ ఉందంటూ టీవీల్లో వచ్చే వార్తలను చూసి మేం నవ్వుకుంటాం. జనాలు 'మసాలా' వార్తలు కోరుకుంటారు. అందుకే అలాంటి కథనాలు వస్తుంటాయి. నేను 2007లో, విరాట్ 2008లో అరంగేట్రం చేశాం. దాదాపు ఒకే సమయంలో కెరీర్ మొదలుపెట్టి సుదీర్ఘ కాలంగా భారత జట్టుకు ఆడుతున్నాం. మా ఇద్దరి విధానం వేరు కావచ్చు. కానీ ప్రపంచకప్ గెలవాలి అనే లక్ష్యం మాత్రం ఒకటే. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు మా మధ్య మంచి బాండింగ్ ఉంటుంది. ఎవరి బౌలింగ్‌లో అటాక్ చేయాలి? ఎప్పుడూ సింగిల్ తీయాలి? అని ప్లాన్ చేసుకుంటాం. నా కాలుకేమైనా సమస్య అనిపిస్తే.. 'భయ్యా.. కాస్త చూసి పరుగెత్తు. నా కాలు కాస్త ఇబ్బందిగా ఉంది'అని విరాట్‌తో చెబితే.. తను వెంటనే అర్థం చేసుకొని సహకరిస్తాడు. తన ఆటనే మార్చుకుంటాడు. కోహ్లికి ప్రపంచకప్ ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. భారత జట్టులో అత్యధికంగా 4 వన్డే ప్రపంచకప్‌లు(2011, 2015, 2019, 2023) ఆడిన అనుభవం అతనికి మాత్రమే ఉంది. 2007 ప్రపంచకప్ అయినా.. మరో టోర్నీ అయినా విజయం కోసం కోహ్లి ఎంతలా పరితపిస్తాడో అందరికి తెలుసు. బ్యాటింగ్ సమస్యల గురించి ఇద్దరం మాట్లాడుకుంటాం. ఒకరికొకరం సలహాలు ఇచ్చుకుంటాం. కానీ ఇప్పుడు మేమిద్దరం వన్డేలు మాత్రమే ఆడుతుండటంతో ఎక్కువగా కలవలేకపోతున్నాం. పైగా అతను నాకు చాలా దూరంగా నివసిస్తున్నాడు. గతంలో కాకుండా ఇప్పుడు ఇంట్లో కుటుంబంతో ఎక్కువ సమయం గడపడానికి మాకు టైమ్ దొరుకుతుంది.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

# ర్యాంకింగ్స్‌లో శ్రీ చరణి సరికొత్త రికార్డు




భారత యువ స్పిన్నర్ శ్రీ చరణి ఐసీసీ మహిళల టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో సరికొత్త రికార్డు సృష్టించింది. కెరీర్‌లోనే అత్యుత్తమంగా 817 రేటింగ్ పాయింట్లకు చేరుకుంది. దీంతో 2018 నవంబర్‌లో ఆస్ట్రేలియా బౌలర్ మేగన్ షట్ సాధించిన 806 పాయింట్ల రికార్డును అధిగమించింది. మహిళల టీ20 క్రికెట్లో మరే బౌలర్ ఇప్పటివరకు ఈ స్థాయిలో రేటింగ్ అందుకోలేదు. ఇప్పటికే టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్‌గా ఉన్న చరణి.. ఇప్పుడు ఆ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. జపాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో చరణి అద్భుతంగా రాణించింది. జపాన్‌పై 4/10తో కెరీర్‌లోనే అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన నమోదు చేసింది. అనంతరం శ్రీలంకతో జరిగిన స్వర్ణ పతక మ్యాచ్‌లో రెండు వికెట్లు పడగొట్టింది. ఈ మ్యాచ్‌లో భారత్ 147 పరుగుల తేడాతో గెలిచి స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకుంది. ఆసియా కప్‌లోనూ చరణి కీలక పాత్ర పోషించింది. టోర్నీలో 12 వికెట్లు తీసుకుంది. శ్రీలంకతో జరిగిన ఫైనల్లో 4/20తో అదరగొట్టింది. దీంతో భారత్ 72 పరుగుల తేడాతో విజయం సాధించి ఎనిమిదోసారి ఆసియా కప్ టైటిల్ దక్కించుకుంది. టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత మరో స్టార్ దీప్తి శర్మ కూడా ముందుకు వచ్చింది. ఆసియా క్రీడల ఫైనల్లో మూడు వికెట్లు తీసుకున్న ఆమె 754 పాయింట్లతో రెండో స్థానానికి చేరుకుంది. ఇంగ్లండ్ బౌలర్ సోఫీ ఎక్లెస్టోన్ 723 పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. టీ20 బ్యాటింగ్ ర్యాంకిం గ్స్‌లో స్మృతి మంధాన కూడా టాప్-5లోకి తిరిగి వచ్చింది. ఆసియా క్రీడల ఫైనల్లో శ్రీలంకపై 79 పరుగులు చేయడంతో ఆమెకు ఈ స్థానం దక్కింది.

బుధవారం,
సెప్టెంబర్ 30, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# రకుల్ ప్రీత్ సింగ్‌పై ఐటీ దాడులు..



ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్, ఆమె మామ గారు, ప్రముఖ నిర్మాత వషు భగ్నానీ, వారికి సంబంధించిన పనోరమ స్టూడియోస్‌తోపాటు మొత్తం 12 ప్రదేశాల్లో ఏకకాలంలో ఇన్‌కమ్ టాక్స్ అధికారులు దాడులు నిర్వర్తిస్తున్నారు. ముంబైలో సోదాలు వ్యవహారం బయటకు రావడంతో ఒక్కసారిగా బాలీవుడ్ సినీ పరిశ్రమలోని ప్రముఖులు ఉలిక్కిపడ్డారు. రకుల్ ప్రీత్ ఫ్యామిలీ నివాసాలు, కార్యాలయాలపై దాడులు నిర్వహించడం వెనుక కారణాలను ఆరా తీశారు. ఈ వ్యవహారం బాలీవుడ్ మీడియాలో కలకలం రేపింది. రకుల్ ప్రీత్ సింగ్, ఆమె భర్త జాకీ భగ్నానీ, వషు భగ్నానీపై ఆదాయపు పన్ను ఎగవేత, నిధుల నిర్వాహణలో అవతకవలు, మనీ లాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. నిధులను అక్రమంగా విదేశాలకు తరలించారంటూ వారి భాగస్వాములు, పెట్టుబడి దారులు ఆరోపణలు, ఫిర్యాదు చేయడంతో ముంబై ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. సోమవారం అంటే సెప్టెంబర్ 28వ తేదీ ఉదయం నుంచే ఐటీ అధికారులు ముంబైలోని పలు ప్రదేశాల్లో దాడుల చేసి సోదాలు చేస్తున్నారు. వారి నిధులకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఫైనాన్షియల్ వ్యవహారాలు, ఓవర్సీస్‌లో ఫైనాన్షియల్ ట్రాన్స్‌జాక్షన్ వ్యవహారాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్టు సమాచారం. జాతీయ టెలివిజన్ ఛానెల్ ఎన్టీటీవీ వెల్లడించిన కథనం ప్రకారం.. సినిమాల నిర్మాణానికి సంబంధించి ఫైనాన్స్ వ్యవహారాలు, విదేశాలకు అక్రమంగా తరలించిన డబ్బు విషయంపై వెలుగు చూసిన అవకతవకల గురించి, ఇతర ఫైనాన్స్ వ్యత్యాసాల గురించి ప్రశ్నిస్తున్నారు. వాటికి సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలిస్తున్నారు అని తెలిపింది. అయితే ఈ దాడులకు సంబంధించిన వివరాలు అందాల్సి ఉంది. ఈ రైడ్స్‌పై రకుల్ గానీ, భగ్నానీ కుటుంబం గానీ స్పందించలేదు. వషు భగ్నానీ విషయానికి వస్తే.. బాలీవుడ్‌లో అగ్ర నిర్మాతగా పేరు సంపాదించారు. ఆయన పూజా ఫిలింస్ అనే బ్యానర్‌పై పలు చిత్రాలను నిర్మించారు. పంపిణీ రంగంలో కూడా ఉన్నారు. అయన కుమారుడు ప్రస్తుతం తమ సంస్థ వ్యవహారాలను చూసుకొంటున్నారు. ఇటీవల జాకీని రకుల్ ప్రీత్ సింగ్ ప్రేమించి పెళ్లి చేసుకోవడం తెలిసిందే. ఇటీవల వారి సంస్థ హై జవానీతో ఇష్క్ హోనా హై సినిమాను రిలీజ్ చేయడం తెలిసిందే.

# ఆచీతూచీ పాత్రలవైపు జాన్వీ కపూర్ అడుగులు

జాన్వీ కపూర్ ప్రస్తుతం ఆచీతూచీ పాత్రలను ఎంచుకుంటున్నారు. పెద్ది చిత్రం విడుదలైన తర్వాత, ఆమె హైదరాబాద్‌లోని ప్రచార కార్యక్రమాలకు, బహిరంగ వేదికలకు దూరంగానే ఉంటున్నారు. పెద్ది చిత్రంలో తన పాత్రను, ముఖ్యంగా గ్లామరస్ కోణంలో చూపించిన విధానం పట్ల జాన్వీ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే, ఆ సినిమాకు సంబంధించిన ప్రచార కార్యక్రమాల్లో ఆమె పాల్గొనడాన్ని పరిమితం చేసుకున్నారు.  బాలీవుడ్‌లో కూడా జాన్వీ శరవేగంగా ప్రాజెక్ట్‌లకు సైన్ చేసేలా కనిపించడం లేదు. ఆమె తన కెరీర్ తదుపరి దశను అంచనా వేయడానికి సమయాన్ని వెచ్చిస్తున్నట్లు తెలుస్తోంది. సాంప్రదాయిక ఆకర్షణీయమైన, వాణిజ్య పాత్రలకు మించి కనిపిస్తుంది.ఇంకా బలమైన పాత్రలను అందించే మరిన్ని పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పార్ట్‌లను తీసుకోవడానికి ఆసక్తి చూపుతుందని తెలుస్తోంది. ఆమె అల్లు అర్జున్ రాకాకు సంతకం చేసిందని టాక్ వస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో ఆమె ప్రమేయం గురించి ఇప్పటివరకు అధికారిక ప్రకటన లేదు. ప్రస్తుతానికి, జాన్వి తన కెరీర్ ఎంపికల విషయంలో మరింత జాగ్రత్త తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.



# జైలర్ 2లో అనిరుధ్ జైలర్ టైటిల్ ట్రాక్




2023లో విజయవంతమైన చిత్రం 'జైలర్'కు సీక్వెల్ అయిన 'జైలర్ 2' కోసం ఉత్సాహం పెరుగుతోంది. ఈ చిత్రంలో రజనీకాంత్ ముత్తువేల్ 'టైగర్' పాండియన్ పాత్రలో నటించగా, విద్యా బాలన్ మరియు ఇతరులు ఆయనతో పాటు నటిస్తున్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో, సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 15, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. దీని ప్రమోషన్లలో భాగంగా సెప్టెంబర్ 29–30 తేదీలలో 'వన్ నేమ్' లిరిక్ వీడియో, అక్టోబర్ 5న ఒక గ్రాండ్ ట్రైలర్, మరియు ప్రత్యేక ఫ్యాన్ ఈవెంట్‌లు జరగనున్నాయి. కన్నడ డబ్బింగ్ ముగింపు దశకు చేరుకుంటుండగా మరియు జర్మనీ వంటి అంతర్జాతీయ విడుదలలకు సన్నాహాలు జరుగుతుండగా, అభిమానులు భారీ సమావేశాలు, యానిమే ఆర్ట్ వంటి సృజనాత్మక నివాళులు, మరియు వ్యక్తిగత సంభాషణల వీడియోలను పంచుకుంటున్నారు. ఇవి అధికారిక ప్రచారంతో పాటు సహజమైన ఉత్సాహాన్ని కూడా మేళవిస్తున్నాయి. ఇదిలా వుండగా, గతంలో అనిరుద్ సాంగ్స్ అంటే వచ్చే పాజిటివ్ ఫీడ్ బ్యాక్ వీటికి రాలేదు. కానీ నేడు రానున్న అవైటెడ్ జైలర్ టైటిల్ ట్రాక్ మాత్రం యునానిమస్ స్పందన అందుకోవడం గ్యారెంటీ అనిపిస్తుంది. ఈ టైటిల్ ట్రాక్ ఆల్రెడీ పార్ట్ వన్ లో హిట్ అయింది. సీక్వెల్ విషయానికొస్తే ఈ ప్రాజెక్టుని అనౌన్స్ చేసినప్పుడు విడుదల చేసిన ప్రోమో కట్ లో అనిరుద్ ఇచ్చిన రీమిక్స్ కి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. సో జైలర్ 2 నుంచి ఇప్పుడు వరకు వచ్చిన రెండు సాంగ్స్ కంటే ఇది బెటర్ గా ఉండడమే కాకుండా అంచనాలు కూడా పెంచుతుంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# డబుల్ ఇస్మార్ట్‌తో 35 కోట్ల నష్టం



డబుల్ ఇస్మార్ట్ సినిమా డిస్ట్రిబ్యూషన్ సమయంలో ఎదురైన ఆర్థిక సవాళ్లు మరియు మానసిక ఒత్తిళ్ల గురించి చైతన్య రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పూరీ జగన్నాథ్, చార్మిల మాటలు నమ్మి సహకరించామని, కానీ సినిమా విడుదలయ్యాక తమను పూర్తిగా పక్కన పెట్టారని హనుమాన్ సినిమా నిర్మాత చైతన్య రెడ్డి ఆరోపించారు. ఈ పరిణామాల వల్ల తీవ్ర డిప్రెషన్‌కు గురై పరిశ్రమ నుంచి వైదొలగాలని కూడా భావించినట్లు చెప్పారు.అయినప్పటికీ, నటుడు సాయి దుర్గా తేజ్, కుటుంబ సభ్యుల మద్దతుతో ఆ కష్టకాలం నుంచి బయటపడ్డామని ఆమె తెలిపారు. పరిశ్రమలో ఇతరులు ఇటువంటి సమస్యలను ఎదుర్కోకూడదనే ఉద్దేశంతోనే ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఎలక్షన్స్‌లో కూడా పోటీ చేసినట్లు స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరగాలనేదే తమ ప్రధాన ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఆమె హిట్ టీవీ మీడియాతో మాట్లాడుతూ.. ప్రైమ్ షో బ్యానర్ కేవలం సినిమాల నిర్మాణమే కాదు.. డిస్ట్రిబ్యూషన్ రంగంలో కూడా యాక్టివ్‌గా ఉన్నాం. హనుమాన్ సినిమా తర్వాత మేము డబుల్ ఇస్మార్ట్ మూవీ రిలీజ్ చేయాలని నిర్ణయం తీసుకొన్నాం. అయితే పూరి జగన్నాథ్, చార్మీ రిక్వెస్ట్ మేరకు నిర్మాత నిరంజన్ రెడ్డి సినిమాను చంపకూడదు అనే ఉద్దేశంతో ఆ సినిమా తీసుకొన్నాం. డబుల్ ఇస్మార్ట్ సినిమా డిస్ట్రిబ్యూషన్ విషయంలో మా మధ్య ఓ అగ్రిమెంట్ జరిగింది. వారి పాత సినిమాలకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో ఏమైనా సమస్యలు తలెత్తితే వారే అడ్జస్ట్ చేయాలి అని ఒప్పందం జరిగింది అని తెలిపారు. అయితే డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15వ తేదీన రిలీజ్ డేట్ పెట్టారు. మా అగ్రిమెంట్ చేసుకొన్న ప్రకారం.. ఎలాంటి సమస్య వచ్చినా మేము సపోర్ట్ చేస్తామని చెప్పారు. కానీ ఆగస్టు 10వ తేదీ వరకు కూడా డిస్ట్రిబ్యూటర్లు పాత సినిమా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. సినిమా రిలీజ్‌కు సమస్యలు ఏర్పడ్డాయి. దాదాపు 25 కోట్ల రూపాయలు అప్పటికే చెల్లించాం. అయినప్పటికీ ఆ సినిమా నుంచి తప్పుకోవాలని డిసైడ్ అయ్యాం. ఆ సమయంలో మీరు చెల్లించిన డబ్బుకు ఏదో ఒక ఏరియా సర్దుబాటు చేసుకోమని సలహా ఇచ్చారు. దాంతో నేను ఆ సినిమా డిస్ట్రిబ్యూషన్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకొన్నాం. కానీ ప్రతీ రోజు పూరీ, చార్మీ ఫోన్ చేసి గంటపాటు మమ్మల్ని కన్విన్స్ చేసే ప్రయత్నం చేశారు. మీరు సినిమాను రిలీజ్ చేయకపోతే మా చచ్చిపోవాల్సిందే. మా జీవితాలు నాశనం అవుతాయి. ఇక మేము సినిమాలు చేయలేని పరిస్థితి అంటూ నిరంజన్‌ను ఉక్కిరి బిక్కిరి చేశారు. అయితే నిరంజన్ రెడ్డి నాకు కాల్ చేస్తే.. నేను సినిమాకు డబ్బు ఇవ్వను, చెక్‌పైనా సంతకాలు పెట్టనని చెబితే.. అప్పుడు ఆగస్టు 13వ తేదీన చార్మీ కాల్ చేసింది. ఈ సినిమా రిలీజ్‌కు ఎలాంటి సమస్య వచ్చిన మా తల తాకట్టు పెడుతాం. మీరు కాదంటే మేము చచ్చిపోవడమే ఉంటుందని అన్నారు. అయినా వారి మాటలపై మాకు నమ్మకం కలుగలేదు అని చైతన్య రెడ్డి చెప్పారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com